TARAJYOTHI TELUGU DAILY
తారాజ్యోతి
తెలుగుదిన పత్రిక
చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్

ఆదివారం, అక్టోబర్ 25, 2026 | సంపుటి - 21 | సంచిక 15 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

సీఎం ఇంట్లో ఏసీ కూడా పనిచేయదు
ఎంపీ రఘునందన్ రావు

మెదక్ : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై ఒకటి విమర్శలు చేసుకోవడం ఆపేసి గ్రామాల్లో సోలార్ పానెళ్లను ఏర్పాటు చేస్తే.. కనీసం వచ్చే సంవత్సరం అయినా కరెంట్ కోతలు ఉండవని.. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సెక్రటేరియట్‌లో సీఎం లిఫ్ట్, ఇంట్లో ఏసీ కూడా పనిచేయని పరిస్థితి వస్తోందని ఎంపీ రఘునందన రావు హెచ్చరించారు. 'కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని.. ఒకదానిపై మరోటి విమర్శలు చేసుకుంటాయి తప్ప అభివృద్ధి చేయాలనే ఆలోచన వాటికి లేదు. కరెంటు ఇవ్వడం లేదు. 2లో

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ..

ఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్నారు. తన పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటున్నారు. ఈ మేరకు సీఎం పర్యటన షెడ్యూల్ ఖరారైంది. అలాగే, పలువురు కేంద్రమంత్రులను సీఎం చంద్రబాబు కలుస్తున్నారు. ఈ నేపథ్యంలోనేకేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. ఏపీ అభివృద్ధికి సహకారం, రాజకీయ అంశాలపై చర్చించారు. సీఎం చంద్రబాబుతో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్లు, రైల్వే శాఖల మంత్రి అశ్వనీ వైష్ణవ్ భేటీ అయ్యారు. 2లో

తుఫాన్ నేపథ్యంలో
అప్రమత్తంగా ఉండాలి
అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు

అమరావతి : బంగాళాఖాతంలో తుఫాన్ ముప్పు నేపథ్యంలో అధికారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అప్రమత్తం చేశారు. మత్స్యకారుల ప్రాణరక్షణే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. శనివారం మత్స్యశాఖ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి తుఫాన్ పరిస్థితులపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలో వేటకు వెళ్లవద్దని సూచించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 91 బోట్లు.. తక్షణమే వారిని తీరానికి చేర్చాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. మత్స్యకారులను సురక్షితంగా తీసుకురావాలి.. తీరానికి చేరుకున్న 29,952 మత్స్యకార బోట్లు.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం బోట్ల సంఖ్య 30,043 ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

మిగతా 2లో

కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల
విడుదలకు వేగంగా చర్యలు
సీఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్ : కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల విడుదలకు వేగంగా చర్యలు చేపడుతున్నామని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వ్యాఖ్యానించారు. శనివారం కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు, నిధుల సాధనపై సీఎస్ సంజయ్ జాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మార్గనిర్దేశం చేశారు. కేంద్ర నిధుల సాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన పెండింగ్ ప్రక్రియలు పూర్తి చేయాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అలాగే, వ్యవసాయం నుంచి పట్టణాభివృద్ధి వరకు పలు శాఖలపై సీఎస్ సంజయ్ జాజు సమీక్షించారు. కేంద్ర నిధుల విడుదలకు అవసరమైన ప్రక్రియలు వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను తక్షణమే 2లో

కమీషన్ల కోసం కక్కుర్తిపడి
కాళేశ్వరం కట్టారు
నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ పార్టీ పదేపదే అబద్ధాలు చెబుతోందని నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో నీటిపారుదల వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసిందని మంత్రి దుయ్యబట్టారు. 'బీఆర్ఎస్ కమీషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి పూనుకుంది. ఉద్దేశపూర్వకంగానే ప్రాణహిత చేవెళ్ల నుంచి మేడిగడ్డకు మార్చారు. ప్రాజెక్ట్ వ్యయాన్ని 37వేల కోట్ల నుంచి లక్షన్నర కోట్లకు పెంచారు. వాళ్ళు కట్టిన ప్రాజెక్ట్ వాళ్ల హయాంలోనే కూలిపోయినా.. ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు.

మిగతా 2లో

మత్తు మందుల అక్రమ విక్రయాలపై టీజీ సేఫ్ కొరడా

హైదరాబాద్ : తెలంగాణలో మత్తు మందుల అక్రమ విక్రయాలపై టీజీ సేఫ్ కొరడా ఝుళిపించింది. హైదరాబాద్ క్యూర్ పరిధిలో పలు ప్రాంతాల్లో మెడికల్ షాపులపై అధికారులు శనివారం మెరుపు దాడులు నిర్వహించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులతో కలిసి డ్రగ్స్ వింగ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. గాజులరామారం, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కాప్రా, హబ్సిగూడ, ఉప్పల్‌లో సోదాలు చేశారు. జీడిమెట్ల, బాలానగర్, మేడిపల్లి, షామీర్‌పేట్ జోన్లలోనూ రైడ్స్ నిర్వహించారు. మిగతా 2లో

సూపర్ ఎల్‌నినో ముప్పు..
నీటిని పొదుపుగా వాడండి
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం : సూపర్ ఎల్‌నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని చింతకాని మండలం కొదుమూరులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం మాట్లాడారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని తెలిపారు. వర్షాలు తగ్గి, నీటి వనరులు ఎండిపోతే తాగునీటికి కూడా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని కాపాడుకోవాలని.. వాటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాలని కోరారు. పశు వులు, ఇతర జీవరాశులకు నీటి కొరత రాకుండా చూడాలని, ఆహార పదార్థాల కొరత ఏర్పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క వెల్లడించారు. కరోనా సమయంలో సమష్టిగా స్పందించినట్టే.. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి కూడా ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ కూడా పెరిగే అవకాశం ఉందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 2023లో మిగతా 2లో

ఎల్‌నినో ఎఫెక్ట్
తొలిసారి 30 డిగ్రీలు దాటిన పసిఫిక్ మహాసముద్ర ఉష్ణోగ్రతలు..!



పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు గతంలో ఎన్నడూ లేనంత గరిష్ఠానికి చేరాయి. ఎల్‌నినో ప్రభావం పెరుగుతుండటంతో భూమధ్య రేఖకు సమీపంలోని మధ్య పసిఫిక్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు తొలిసారి 30 డిగ్రీల సెల్సియస్ మార్కును దాటాయి.

గచ్చిబౌలిలో 3.5 ఎకరాల్లో లెదర్ కామన్
ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు
యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం.. మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ : గచ్చిబౌలిలో 3.5 ఎకరాల్లో లెదర్ కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. శనివారం టీజీఎల్ఐపీసీ సమీక్షలో లెదర్ పరిశ్రమ అభివృద్ధికి చర్యలపై మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. డిజైనింగ్ నుంచి బ్రాండింగ్ వరకు ఆర్టిజన్లకు పూర్తిగా మార్గనిర్దేశం చేశారు. లెదర్ ఉత్పత్తులకు వాల్యూ యాడెడ్ చేసి మార్కెటింగ్‌కు సహకారం కల్పిస్తున్నామని వెల్లడించారు. రుక్మాపూర్‌లో పర్యావరణహిత చర్మశుద్ధి కర్మాగారాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 1,000 మందికి ఉపాధి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎస్సీ యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జమ్మికుంట, ఆర్మూర్‌లో ప్లగ్ అండ్ ప్లే ఫ్లాటెడ్

మిగతా 2లో

పాత వీడియోతో తప్పుడు
ప్రచారం చేస్తున్నారు
కేటీఆర్ వ్యాఖ్యలకు ఎంపీ అర్వింద్ కౌంటర్

నిజామాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రంగా స్పందించారు. కేటీఆర్ కుటుంబ చరిత్ర హీనమైనదని విమర్శిం చారు. ఆ కుటుంబం దోపిడీలు.. హత్యలకు పాల్పడిందని ఆరోపిం చారు. తనపై కూడా హత్యాయత్నం జరిగిందని అర్వింద్ పేర్కొన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కొనే క్రమంలో గతంలో తాను మాట్లాడిన మాటలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా ముస్లిం మైనారిటీలతో తాను మాట్లాడిన పాత వీడియోను ప్రస్తుతం వైరల్ చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 2లో

సీఎం ఇంట్లో ఏసీ కూడా పనిచేయదు

సూర్యుడు ఉచితంగా కరెంటును ఇస్తున్నాడు కదా.. ప్రతి ఇంటి మీద రెండు కిలోవాట్ల సోలార్ పెట్టమని ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఎందుకు చెప్పడం లేదు. 50% ఇళ్ల మీద సోలార్ అమర్చితేనే.. పంచాయతీ నిధులు ఇస్తామని ఎందుకు చెప్పడం లేదు. ప్రతి ఇంటికి రెండు కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ అమరికపై కేంద్రప్రభుత్వం 60% సబ్సిడీ ఇస్తుంది కదా.. వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వినియోగించుకోవట్లేదు. మల్లన్న సాగర్ ప్రాజెక్టుకు కాలువలు కట్టలేదు. గత ముఖ్యమంత్రికి ఆ కాంట్రాక్టర్ దోస్తు. ఈ ముఖ్యమంత్రికి కూడా ఆ కాంట్రాక్టర్ దోస్తే. మరి అందరు దోస్తులయితే దుబ్బాక కాలువలు ఎవరు తవ్వుతారు' అని ఎంపీ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు.

సూపర్ ఎల్‌నినో ముప్పు.. నీటిని పొదుపుగా వాడండి

15,493 మెగావాట్లుగా ఉండగా, 2026 నాటికి 20,018 మెగావాట్లకు చేరిందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో నిరంతరాయంగా సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేస్తోందన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లలో సుమారు 15 లక్షల పంపుసెట్లకు భూగర్భజలాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. భూగర్భజలాలు లేని ప్రాంతాల్లో మోటార్లను ఉపయోగించకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి వనరులను నిర్లక్ష్యంగా వినియోగిస్తే భవిష్యత్తులో తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, నీటిని పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

కమీషన్ల కోసం కక్కుర్తిపడి కాళేశ్వరం కట్టారు

సీతారామ ప్రాజెక్ట్ రీ డిజైన్ పేరిట 2వేల కోట్ల ప్రాజెక్ట్ వ్యయాన్ని 20 వేల కోట్లకు పెంచారు. అధిక వ్యయంతో నిర్మించినా సరే.. కనీసం ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? జూరాల, దేవాదుల, పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్బీసీ పూర్తి చేసి ఉంటే ఈ రోజు ఎల్‌నినో ప్రభావం తెలంగాణపై ఉండేది కాదు. రాష్ట్రంలో నీటి పారుదల వ్యవస్థను కేసీఆర్ అండ్ కంపెనీ సర్వ నాశనం చేసింది. అబద్ధాలు చెబుతూ.. ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పేర్ల ముందు జోసెఫ్ గోబెల్స్ అని పెట్టుకుంటే బాగుంటుంది' అంటూ మంత్రి ఉత్తమ్ తీవ్రంగా విమర్శించారు.

తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

సముద్రంలో ఉన్న 91 బోట్లలో 72 మెకనైజ్డ్, 19 మోటరైజ్డ్ బోట్లు ఉన్నట్లు గుర్తించామని అన్నారు. సముద్రంలో ఉన్న బోట్లలో విశాఖపట్నం-37, బాపట్ల-32, కృష్ణా-20, కాకినాడ-1, అనకాపల్లిలో ఒక బోటు ఉందని వెల్లడించారు. కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసుల సమన్వయంతో మత్స్యకారులను సురక్షితంగా తీసుకురావాలని మార్గనిర్దేశం చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అన్ని తీరప్రాంత జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని హుకుం జారీ చేశారు. రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి.. భారీ వర్షాల సూచనతో రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. కోత దశలో ఉన్న పంటలు, కోసిన ధాన్యం తడవకుండా సురక్షిత ప్రాంతాలకు అన్నదాతలు తరలించాలని సూచించారు. పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ముందస్తుగా కాలువలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గాలుల తీవ్రతకు నేలకొరగకుండా అరటి, బొప్పాయి తోటలకు సరైన ఆధారాలు ఏర్పాటు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఆక్వా రైతులు చెరువుల గట్లు, నీటి పారుదల వ్యవస్థలు, విద్యుత్ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ రైతన్నలకు సాంకేతిక సూచనలు ఇవ్వాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

ఎలినినో.. నిధులెలా..

హైదరాబాద్ : లంగాణలో ఎల్ నినో ప్రభావం కారణంగా సంభవించే తీవ్ర ప్రతికూల పరిస్థితులు, కరువు కాటకాలను తట్టుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందస్తు వ్యూహాలకు పదును పెడుతోంది. వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయ రంగానికి జరిగే తీవ్ర నష్టం, తాగునీరు-సాగునీటి ఎద్దడి , గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే ప్రమాదాన్ని గుర్తించిన సర్కార్.. తక్షణ సహాయక చర్యల కోసం సుమారు రూ. 10,000 కోట్లతో సమగ్ర ఉపశమన ప్రణాళికను సిద్ధం చేసింది. అయితే, ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్రానికి నిర్దేశించిన అప్పుల పరిమితి దాదాపుగా పూర్తవ్వడంతో, ఈ అదనపు నిధుల సమీకరణ ప్రభుత్వానికి సవాలుగా మారింది. ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు నిధుల కొరత లేకుండా చూసేందుకు తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అత్యవసర లేఖ రాసింది. ఎల్ నినో వల్ల తలెత్తే కరువు పరిస్థితులు, పంట నష్టాలు , తాగునీటి ఎద్దడిని నివారించడానికి చేసే అత్యవసర ఖర్చులను సాధారణ బడ్జెట్ అప్పుల పరిమితి నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను, ఎఫ్ఆర్బీఎమ్ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని, ప్రత్యేక మినహాయింపు కింద రూ. 10 వేల కోట్ల అదనపు అప్పులు తీసుకునేందుకు అనుమతించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను కోరింది. ప్రస్తుతం ఉన్న అప్పుల పరిమితి తీరిపోవడంతో, ఈ అదనపు రుణాలు లభిస్తేనే బాధితులకు సమర్థవంతంగా సహాయక చర్యలు అందించే వెసులుబాటు ఏర్పడుతుంది. వ్యవసాయ రుణాల ఊరట, రైతులకు నష్టపరిహారం, ఉపాధి హామీ పథక విస్తరణ, సాగు నీటి యాజమాన్యం, పశుగ్రాసం సరఫరా వంటి ముందస్తు చర్యలకు ఈ నిధులను వెచ్చించాల్సి ఉందని లేఖలో సమగ్రంగా వివరించింది. కేంద్రం సానుకూలంగా స్పందించి రుణ పరిమితిని పెంచకపోతే, రాష్ట్ర బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడి సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు మందగించే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు, వాతావరణ మార్పుల వంటి అనివార్య విపత్తుల సమయంలో కేంద్రం నిబంధనలను సడలించి రాష్ట్రాలకు తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని ఆర్థిక నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎల్ నినో రూపంలో రాబోయే ముప్పును ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం చేసిన ఈ అభ్యర్థనపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది. కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకుంటేనే తెలంగాణలో వర్షాభావ పరిస్థితుల నుంచి రైతాంగాన్ని, సామాన్య ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ఉపశమన చర్యలు చేపట్టడానికి మార్గం సుగమమవుతుంది.

హయత్‌నగర్‌లో ఉద్రిక్తత..

255 సర్వే నంబర్ వద్ద భారీగా పోలీసుల మోహరింపు!

ఇందిరమ్మ టవర్స్ కోసం భూసేకరణకు అధికారుల రాక

రంగారెడ్డి : హయత్‌నగర్ పరిధిలోని 255 సర్వే నంబర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇబ్రహీంపట్నం ఆర్డీఓ ఆధ్వర్యంలో పోలీసులు భారీగా మోహరించారు. ప్రభుత్వం ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం కోసం స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు అధికారులు రావడంతో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. పరిస్థితులు తీవ్రరూపం దాల్చకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ ఏం జరుగుతుందనే అంశంపై స్థానికంగా ఉత్కంఠ నెలకొంది.

కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల విడుదలకు వేగంగా చర్యలు

పరిష్కరించాలని ఆదేశించారు. వ్యయ వివరాల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సింగిల్ నోడల్ ఏజెన్సీ (రాచీూ) ఖాతాల ముగింపుపై సమీక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డి రివ్యూ, డ్యాష్‌బోర్డులో నిధుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆయా శాఖల కార్యదర్శులు తక్షణమే సమీక్షలు నిర్వహించాలని హుకుం జారీ చేశారు. కేంద్ర అదనపు కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు. అవసరమైతే కేంద్రానికి డీఓ లేఖలు పంపిస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో కేంద్ర కార్యదర్శులతో నేరుగా మాట్లాడతానని చెప్పుకొచ్చారు. తెలంగాణకు రావాల్సిన నిధుల విడుదలకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర నిధులు కీలకమని అన్నారు. నిధుల సాధనలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టాలని సీఎస్ సంజయ్ జాజు దిశానిర్దేశం చేశారు.

పాత వీడియోతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు

ఈ నేపథ్యంలో ఆ వీడియోకు సంబంధించిన అంశాలపై ఆయన వివరణ ఇచ్చారు. 2024 ఎన్నికల సమయంలో ముస్లిం మైనారిటీలతో మాట్లాడిన మాటలను ప్రస్తావించిన అర్వింద్.. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న ముస్లింలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మద్దతు ఇవ్వాలని తాను సూచించినట్లు తెలిపారు. అదే సమయంలో, వారు తనకు ఓటు వేసినా, వేయకపోయినా నిజామాబాద్‌లో తానే విజయం సాధిస్తానని చెప్పినట్లు వివరించారు. అయితే.. ఎవరికి ఓటు వేసినా బీజేపీనే గెలుస్తుందని తాను అన్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. తన వ్యాఖ్యల వెనుక ఉన్న సందర్భాన్ని పక్కనపెట్టి.. పాత వీడియోను వైరల్ చేయడం ద్వారా తనపై విమర్శలు చేస్తున్నారని అర్వింద్ ఆరోపించారు. కేటీఆర్ వ్యాఖ్యలకు సమాధానంగా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు నిజామాబాద్ రాజకీయాల్లో చర్చకు దారితీశాయి.

ఎల్‌నినో ఎఫెక్ట్

అమెరికా జాతీయ సముద్ర, వాతావరణ పరిపాలనా సంస్థ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ఈ వివరాలను వెల్లడించారు. అక్టోబర్ 22న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రత 30 డిగ్రీలకు చేరినట్లు 'ఇండియా టుడే' తెలిపింది. అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం.. పసిఫిక్ మహాసముద్రంలో పగటి ఉష్ణోగ్రతలు ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ఉష్ణమండల ప్రాంతాల్లో సముద్ర ఉపరితల జలాలు సాధారణం కంటే ఎక్కువగా వేడెక్కే సహజ వాతావరణ పరిణామం. దీనివల్ల సముద్రంపై వీచే గాలులు, మేఘాల కదలికలు, వర్షపాత నమూనాల్లో మార్పులు వస్తాయి. ఈ ప్రభావం పసిఫిక్ ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచంలోని పలు దేశాల వాతావరణంపైనా పడుతుంది. కొన్ని ప్రాంతాల్లో కరువు, అధిక ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉండగా మరికొన్ని చోట్ల భారీ వర్షాలు, వరదల ముప్పు పెరుగుతుంది. ప్రపంచ వాతావరణ సంస్థ అంచనాల ప్రకారం.. 2026 అక్టోబర్-డిసెంబర్ మధ్య ఎల్‌నినో మరింత బలపడే అవకాశం ఉంది. డిసెంబర్ నాటికి ఇది గరిష్ఠస్థాయికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఎల్‌నినో తీవ్రతను అంచనా వేయడానికి శాస్త్రవేత్తలు ఉపయోగించే నినో 3.4 సూచీలో సముద్ర ఉష్ణోగ్రతలు సాధారణస్థాయి కంటే.. జూన్‌లో 1.6 డిగ్రీలు, ఆగస్టులో 2.5 డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. అక్టోబర్-డిసెంబర్ కాలానికి ఈ వ్యత్యాసం 3.7 డిగ్రీలకు చేరవచ్చని డబ్ల్యూఎంఓ అంచనా వేసింది. ఇది గతంలో నమోదైన గరిష్ఠస్థాయి కంటే ఎక్కువ. భారత్‌పైనా ఈ పరిణామాల ప్రభావం ఉండొచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2026లో నైరుతి రుతుపవనాల సీజన్ సాధారణం కంటే 13 శాతం తక్కువ వర్షపాతంతో ముగిసింది. అక్టోబర్-డిసెంబర్ మధ్య దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే దక్షిణ ద్వీపకల్ప ప్రాంతంలో మొత్తం మీద సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని తెలిపింది. అయితే ప్రాంతాలవారీగా పరిస్థితులు మారవచ్చని, ఎల్‌నినో ఒక్కటే భారత వాతావరణాన్ని నిర్ణయించదని నిపుణులు స్పష్టంచేస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు.. టీడీపీ దారెటు

నల్గొండ, అక్టోబరు 24 : తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. 2027 మార్చిలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకోసం హడావిడి మొదలైపోయింది. ముఖ్యంగా నల్గొండ-వరంగల్-ఖమ్మం నియోజకవర్గం ఎన్నికపై ఎన్డీయే కూటమిలో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల మధ్య పొత్తు కొనసాగుతోంది. అయితే తెలంగాణలో మాత్రం ఈ పార్టీల మధ్య పొత్తు లేదు. ఈ స్థానంలో పోటీ చేసేందుకు ఆయా పార్టీలు అభ్యర్థులను ఖరారు చేయడంలో బిజీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తి రేపుతోంది. ఏపీలో కలిసి ప్రయాణిస్తున్న ఈ మూడు పార్టీల మధ్య సఖ్యత తెలంగాణ రాజకీయాల్లోనూ ప్రతిఫలిస్తుందా లేదా అనేదానిపై ఇప్పుడు సందిగ్ధత నెలకొంది. స్థానిక రాజకీయ సమీకరణాల నేపథ్యంలో తెలంగాణలో ఇవన్నీ వేర్వేరుగా ఉంటున్నాయి. వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకోవాలని జనసేన ఇప్పటికే పావులు కదిపింది. ఆ పార్టీ తరపున గడల శ్రీనివాసరావును అభ్యర్థిగా కూడా ప్రకటించేసింది. మరోవైపు, బీజేపీ కూడా ఈ స్థానంలో పోటీ పడేందుకు గట్టి పట్టుదలతో ఉంది. కాషాయ పార్టీ నుంచి పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సుంక?? బిక్షం గౌడ్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. బీజేపీ, జనసేన రెండు పార్టీలు బరిలోకి దిగాలని నిశ్చయించుకోవడంతో కూటమిలో అసలు చిక్కు వచ్చిపడింది. ఈ నేపథ్యంలో తెలంగాణ టీడీపీ వైఖరి అత్యంత కీలకంగా మారింది. ఇక్కడ టీడీపీ మద్దతు ఎవరికి దక్కుతుందనే అంశం ఆసక్తి రేపుతోంది. తెలంగాణలో తనదైన క్యాడర్, ఓటు బ్యాంక్ కలిగి ఉన్న టీడీపీ మాత్రం ఇప్పటివరకు వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. బరిలోకి దిగే అవకాశాలు లేవు. అయితే మిత్రపక్షాల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై ఇంకా స్పష్టతనివ్వకుండా వేచి చూసే ధోరణిని అవలంబిస్తోంది. ఒకవేళ టీడీపీ గనుక ఒక పార్టీ వైపు మొగ్గుచూపితే, ఆ పార్టీ విజయావకాశాలు మెరుగవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అలా కాకుండా టీడీపీ కనుక తటస్థంగా ఉండి, సొంత బాటలో నడవాలని భావిస్తే మాత్రం కూటమి పార్టీల మధ్య ఓట్ల చీలిక తప్పకపోవచ్చు. ఏపీలో బలమైన బంధంలో ఉన్న ఈ పార్టీలు, తెలంగాణలో మాత్రం తమ స్థానిక ప్రయోజనాల కోసం భిన్నమైన వ్యూహాలతో ముందుకు వెళ్తున్నాయి. మొత్తానికి.. మార్చి 2027లో జరగబోయే ఈ ఎమ్మెల్సీ పోరు కేవలం రెండు పార్టీల మధ్యే కాకుండా, భవిష్యత్ రాజకీయ మనుగడకు, కూటమి సమన్వయానికి ఒకరకమైన బెంచ్‌మార్క్‌గా మారనుంది. జనసేన అభ్యర్థిని ముందే ప్రకటించి దూకుడు ప్రదర్శిస్తుండగా, బీజేపీ తన అభ్యర్థి ఎంపికపై కసరత్తు చేస్తోంది. ఈ తరుణంలో టీడీపీ అధిష్ఠానం తీసుకోబోయే నిర్ణయం ఇరు పార్టీల రాజకీయ భవితవ్యాన్ని, ఎమ్మెల్సీ ఎన్నికను ఏమేరకు ప్రభావితం చేస్తుందో వేచి చూడాలి.

కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు!

హైదరాబాద్, అక్టోబరు 24 : వచ్చే ఏడాది ఆరంభంలోనే రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఈ ఎన్నికలకు సంబంధించిన ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కూడా ప్రకటించేసింది. ఎలాగైనా ఈ రెండు ఎన్నికల్లో గెలిచి, తమ పట్టు ఏమాత్రం తగ్గలేదని నిరూపించుకోవాలనుకుంటోంది. అయితే కాంగ్రెస్ ఏకపక్ష వైఖరికి నిరసనగా వామపక్షాలతో పాటు మిత్రపక్షమైన తెలంగాణ జనసమితి సొంతంగా అభ్యర్థిని రంగంలోకి దింపేందుకు వ్యూహరచన చేస్తున్నాయి. దీంతో అప్రమత్తమైన కాంగ్రెస్ పార్టీ, బుజ్జగింపులు మొదలుపెట్టింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతోంది. ఈ సమయంలో జరిగే ఎలాంటి ఎన్నికలైనా ప్రభుత్వ పనితీరుకు రెఫరెండంగానే చూడాల్సి ఉంటుంది. అందుకే వీటిని అన్ని పార్టీలూ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ కూడా గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సత్తా చాటడం ద్వారా 2028 ఎన్నికలకు గేట్ వే రెడీ చేసుకోవాలనుకుంటోంది. అందులో భాగంగానే అన్ని పార్టీలకంటే ముందే అభ్యర్థులను ఖరారు చేసేసింది. ఈ ఎన్నికలకు 77 మంది పరిశీలకులను నియమించి, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తోంది. ఇంతవరకూ బాగానే ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీకి సీపీఐ, తెలంగాణ జన సమితి మిత్రపక్షాలుగా ఉన్నాయి. ఈ రెండు పార్టీలను సంప్రదించకుండానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేయడంపై ఆ పార్టీలు అసంతృప్తితో ఉన్నాయి. అందుకే ఖమ్మం- వరంగల్- నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి ఉమ్మడిగా అభ్యర్థిని దించాలనే ఆలోచనకు వచ్చాయి. ఈ ఉమ్మడి జిల్లాల్లో కమ్యూనిస్టుల ప్రభావం ఎక్కువ. కోదండరాం నేతృత్వంలోని టీజేఎస్ పార్టీకి విద్యావంతుల నుంచి ఆదరణ లభిస్తుందని అంచనా వేస్తున్నారు. వీళ్లిద్దరికి సీపీఎం కూడా మద్దతు తెలిపే అవకాశం కనిపిస్తోంది. ఒకవేళ సీపీఎం, సీపీఐ, టీజేఎస్ ఉమ్మడిగా అభ్యర్థిని బరిలోకి దించితే కచ్చితంగా అది కాంగ్రెస్ ఓటుబ్యాంకుపై ప్రభావం చూపిస్తుంది. ఓ వైపు బీఆర్ఎస్, మరోవైపు బీజేపీ ఈ ఎన్నికల్లో గట్టిగా ఫైట్ చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ఓటు బ్యాంకును వామపక్షాలు చీల్చితే మొదటికే మోసం రావచ్చు. పైగా ఈ జిల్లాల్లో వామపక్షాలకు గట్టి పట్టుంది. అందుకే కాంగ్రెస్ పార్టీ ఆలస్యంగా మేల్కొంది.

బొత్స రూటే వేరు...

విజయనగరం. అక్టోబరు 25 : ఉత్తరాంధ్ర రాజకీయాల్లో కీలక కేంద్రమైన విజయనగరం జిల్లా పరిషత్ పీఠాన్ని దక్కించుకునేందుకు బొత్స సత్యనారాయణ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్థానాన్ని ఎలాగైనా తమ ఖాతాలోనే ఉంచుకోవాలనే పట్టుదలతో, బొత్స తన సొంత కుటుంబ సభ్యులనే రేసులో నిలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 27 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా, వాటిలో ప్రధానమైన నాలుగు కీలక నియోజకవర్గాల నుంచి తన కుటుంబీకులతో నామినేషన్లు వేయించారు. జెడ్పీ పీఠంపై కుటుంబ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు బొత్స సత్యనారాయణ పక్కా ప్రణాళికతో అభ్యర్థులను ఖరారు చేశారు. బొండపల్లి జెడ్పీటీసీ స్థానం నుంచి ఆయన కుమార్తె, భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ బొత్స అనూష నామినేషన్ దాఖలు చేశారు. అలాగే గరివిడి నుంచి కోడలు బొత్స పూజిత, గుర్ల స్థానం నుంచి సోదరి వెంకటలక్ష్మి, పూసపాటిరేగ జెడ్పీటీసీ స్థానం నుంచి సోదరుడి కుమారుడు బొత్స చైతన్య బరిలోకి దిగారు. ప్రధానంగా జెడ్పీ చైర్‌పర్సన్ స్థానానికి బొత్స అనూషను రేసులో నిలిపేందుకే ఈ ముందస్తు ఏర్పాటు చేశారనే ప్రచారం బలంగా జరుగుతోంది. జిల్లా పరిషత్ పీఠం చేజారకుండా చూసుకునేందుకే బొత్స కుటుంబం నాలుగు వైపుల నుంచి వ్యూహాత్మకంగా రంగంలోకి దిగినట్లు స్పష్టమవుతోంది. గతంలో వైఎస్సార్‌సీపీ జెడ్పీ చైర్మన్‌గా వ్యవహరించిన బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు పార్టీకి రాజీనామా చేసి అధికార కూటమిలోకి వెళ్లడం వైఎస్సార్‌సీపీకి పెద్ద షాక్‌గా మారింది. జిల్లా రాజకీయాల్లో పట్టు కోల్పోకుండా ఉండటానికి, ఇతర నేతలపై ఆధారపడకుండా బొత్స సత్యనారాయణ నేరుగా తన కుటుంబ సభ్యులనే బరిలోకి దింపారు. మొత్తం 27 జెడ్పీటీసీ స్థానాల్లో నాలుగింటిలో బొత్స కుటుంబమే రంగంలోకి దిగింది. జిల్లాపై తమ ఆధిపత్యం ఇంకా చెక్కుచెదరలేదని నిరూపించుకోవడానికే బొత్స ఈ రిస్క్ తీసుకున్నారు. రాజకీయ ఉత్కంఠ మధ్య సాగుతున్న ఈ ఎన్నికల పోరులో బొత్స వ్యూహం ఎంతవరకు పారి విజయాన్ని అందిస్తుందో వేచి చూడాల్సిందే.

గచ్చిబౌలిలో 3.5 ఎకరాల్లో లెదర్ కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు

ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గతంలో లిడ్ క్యాప్‌కు కేటాయించిన భూములపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

మత్తు మందుల అక్రమ విక్రయాలపై టీజీ సేఫ్ కొరడా

ఈ నేపథ్యంలో హానికరమైన మాత్రల విక్రయాలపై అధికారులు నిఘాపెట్టారు. పలు రకాల మందులపై తనిఖీలు చేపట్టారు. ఆయా మందుల అక్రమ విక్రయాలపై ఆరా తీశారు. ఈ సోదాల్లో నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన 125 మెడికల్ షాపులను అధికారులు గుర్తించారు. సంబంధిత మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. లైసెన్సుల సస్పెన్షన్ లేదా రద్దుకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణలోని ఇతర జిల్లాల్లోనూ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ..

సీఎం అధికారిక నివాసం వన్ జనపథ్‌లో చంద్రబాబుతో కేంద్ర మంత్రి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు మాట్లాడారు. అలాగే, జన్‌పథ్‌లో ఓ శుభకార్యంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఇవాళ రాత్రికి ఢిల్లీలోనే సీఎం చంద్రబాబు బస చేయనున్నారు. రేపు ఉదయం 11:30లకు విజయవాడకు సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు.

హైదరాబాద్ జూకు వంతారా నుంచి కంగారూలు, లెమూర్ల రాక!

హైదరాబాద్, అక్టోబరు 24 : హైదరాబాద్ నగరవాసులకు, ముఖ్యంగా వన్యప్రాణి ప్రేమికులకు నెహ్రూ జూలాజికల్ పార్క్ సరికొత్త జీవులను అందుబాటులోకి తీసుకురావడానికి ఏర్పాట్లు చేసింది. గుజరాత్‌లోని జామ్‌నగర్‌కు చెందిన ప్రముఖ గ్లోబల్ వైల్డ్‌లైఫ్ రెస్క్యూ , కన్జర్వేషన్ సెంటర్ వంతారా నుంచి విదేశీ రకాలకు చెందిన అరుదైన జంతువులను నగరానికి తీసుకొచ్చేందుకు జూ అధికారులు ప్రణాళికలను వేగవంతం చేశారు. ఆస్ట్రేలియా దేశానికి చెందిన సంకేతమైన కంగారూలు , వాలబీలు , మడగాస్కర్ మూలాలున్న రింగ్-టెయిల్డ్ లెమూర్లు, కాసోవారీ రకం పక్షులు త్వరలోనే నెహ్రూ జూ పార్క్‌లో సందడి చేయనున్నాయి. జూ చరిత్రలోనే తొలిసారిగా ఒక ఆడ, మగ కంగారూలను ప్రదర్శనగా ఉంచేందుకు ప్రత్యేక ఎన్‌క్లోజర్లను, నైట్ హౌస్‌లను అధికారులు సిద్ధం చేశారు. గతంలో 2020లో జపాన్‌లోని యోకోహామా జూలాజికల్ గార్డెన్స్ నుంచి నాలుగు కంగారూలను తీసుకురావడానికి ఒప్పందం కుదిరినప్పటికీ, కరోనా మహమ్మారి విజృంభణ వల్ల ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు వంతారా బృందం స్వయంగా హైదరాబాద్ జూలోని వసతులను, మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, జంతువుల తరలింపునకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ప్రస్తుతం అక్కడి పునరావాస పనులు పూర్తయిన వెంటనే వీటిని నగరానికి తరలించనున్నారు. కంగారూలతో పాటు వాటిని పోలి ఉండే దాదాపు 3 అడుగుల ఎత్తు ఉండే వాలబీలు , మడగాస్కర్ ప్రాంతానికి చెందిన విశిష్టమైన రింగ్-టెయిల్డ్ లెమూర్లు జూ సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. నలుపు , తెలుపు చారల పొడవైన తోకలు కలిగిన ఈ లెమూర్లు ఉదయాన్నే శరీర వేడి కోసం చేతులు చాచి నిటారుగా కూర్చునే వినూత్న ప్రవర్తనకు ప్రసిద్ధి చెందాయి. వీటికి తోడుగా, జూలోని జీబ్రాల సంఖ్యను మరింత పెంచేందుకు మరో జత జీబ్రాలను కూడా వంతారా నుంచి తీసుకురానున్నారు. ప్రస్తుతం జూలో ఉన్న ముగ్గురు జీబ్రాలు రెండు మగ, ఒక ఆడ కూడా గతంలో వంతారా నుంచే తీసుకువచ్చారు. మరోవైపు, దేశంలో ఎల్ నినో ప్రభావం, పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతల నుంచి జూలో ని మూగజీవాలను కాపాడేందుకు జూ యాజమాన్యం ముందస్తు జాగ్రత్తలు చేపట్టింది. ప్రస్తుతం ఉన్న 2,178 జీవుల 498 క్షీరదాలు, 320 సరిసృపాలు, 8 ఉభయచరాలు , పక్షులు సంరక్షణ కోసం ఎన్‌క్లోజర్ల వద్ద వాటర్ స్ప్రింక్లర్లు, ఫాగర్లు, కూలర్లు , ఎయిర్ కండిషనర్లను ఏర్పాటు చేశారు. ఎండ వేడిమి నుంచి జంతువులకు ఉపశమనం కలిగిస్తూనే, కొత్త అతిథుల కోసం ప్రత్యేక వాతావరణాన్ని అధికారులు తీర్చిదిద్దుతున్నారు. కొత్తగా రానున్న ఈ విదేశీ వన్యప్రాణులతో నెహ్రూ జూలాజికల్ పార్క్ మరింత సందడిగా మారడంతో పాటు నగర పర్యాటకానికి పెద్ద ఎత్తున ఆకర్షణగా నిలవనుంది. జూ అధికారుల సమాచారం ప్రకారం.. వంతారా అధికారులతో మిగిలిన అధికారిక ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి, రాబోయే కొన్ని వారాల్లోనే ఈ కొత్త అరుదైన అతిథులను సాధారణ సందర్శకుల ప్రదర్శన కోసం అందుబాటులోకి తేనున్నారు.

శంషాబాద్ ఎయిర్పోర్ట్ డి ఆర్ ఐ అధికారులు తనిఖీలు

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా విదేశీ కరెన్సీ పట్టుబడింది. మలేషియాలోని కౌలాలంపూర్‌కు అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించిన రూ. 1.56 కోట్ల విలువైన విదేశీ కరెన్సీని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (ఆఖీఎ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒక మహిళతో పాటు మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. 2026 అక్టోబర్ 22, 23 తేదీల్లో అందిన పక్కా సమాచారంతో ఆఖీఎ హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు శంషాబాద్ విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. అక్టోబర్ 22న ఎయిర్‌ఏషియా విమానం ఐ-68లో హైదరాబాద్ నుంచి మలేషియాలోని కౌలాలంపూర్‌కు వెళ్లేందుకు సిద్ధమైన ఓ భారతీయ ప్రయాణికుడిని అధికారులు అడ్డుకున్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాల్సిందే

విద్యుత్ సబ్‌స్టేషన్ల ముట్టడి..

రైతుల సమస్యలపై గళమెత్తిన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నాయక్

ది క్రైమ్ న్యూస్ । పెద్దఅడిశర్లపల్లి । అక్టోబర్ 24 : రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని, వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. దేవరకొండ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నాయక్ పిలుపు మేరకు పి.ఏ.పల్లి, గుడిపల్లి మండలాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ భీల్యా నాయక్ పాల్గొని రైతుల సమస్యలపై గళమెత్తారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, తక్కువ వోల్టేజీ సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యలతో రైతులకు నష్టం కలగకుండా చూడాలి. వ్యవసాయ

రంగానికి విద్యుత్ ఎంతో కీలకమని, విద్యుత్ సరఫరాలో లోపాల వల్ల పంటల సాగుకు ఆటంకాలు ఏర్పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. రైతులకు న్యాయం జరిగే వరకు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ పరిరక్షణే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలుస్తుందని పేర్కొంటూ, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో పి.ఏ.పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యెలుగురి వల్లపు రెడ్డి, రేటినేని ముత్యంరావు, కటికనేని మాధవరావు, గుడిపల్లి సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖరరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్, వద్ది పట్ల సర్పంచ్ శ్రీనివాస్, పడమటి తండా సర్పంచ్ కిషన్ నాయక్, గోలి గిరి, కృష్ణారెడ్డి, దుగ్యాల సర్పంచ్ నాగేష్, మాదగోని సుధాకర్ గౌడ్, దామోదర్ నాయక్, తోటకూరి పరమేష్, మహేందర్, కోలే వెంకట్, మారుపాక జగన్, అనిల్, హరి నాయక్, జైపాల్ నాయక్, నాగార్జునతో పాటు పి.ఏ.పల్లి, గుడిపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్వీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాల విద్యార్థులకు ఫైర్ స్టేషన్‌లో అవగాహన సదస్సు

ముఖ్య అతిథిగా ఫైర్ సిఐ లక్ష్మీనారాయణ

గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాల చిన్నారులను శనివారం రోజున ఏజిఎం చైతన్య రావు ఆదేశాలతో పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని ఆధ్వర్యంలో ఫైర్ స్టేషన్ కు తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫైర్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అగ్నిమాపక సదస్సు అనేది అగ్ని ప్రమాదాల నుంచి మనల్ని మనం ఎలా కాపాడుకోవాలో తెలుసుకునే అవగాహన కార్యక్రమం అని ఈ సదస్సులో అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి, వాటిని ఎలా నివారించాలి, ప్రమాదం జరిగినప్పుడు ఏం చేయాలి అనే విషయాలను పిల్లలకు వివరించారు. అంతేకాకుండా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు భయపడకుండా ప్రశాంతంగా ఉండాలని, వెంటనే పెద్దలకు సమాచారం ఇవ్వాలి అని ,అవసరమైతే అత్యవసర సేవలకు సమాచారం అందించాలని, పొగ ఎక్కువగా ఉన్న ప్రదేశంలోకి వెళ్లకూడదు, లిఫ్ట్ ఉపయోగించకుండా సురక్షితమైన మార్గంలో బయటకు రావాలి అని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది పిల్లలకు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వంటి పరికరాలను ఎలా ఉపయోగిస్తారో, అగ్నిని ఎలా నియంత్రిస్తారో ప్రదర్శన ద్వారా చూపించారు. ఈ సదస్సు ద్వారా పిల్లల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన, జాగ్రత్త, ధైర్యం, బాధ్యత పెరుగుతాయి అని అన్నారు. అగ్ని ప్రమాదం రాకుండా జాగ్రత్త పడటం మన బాధ్యత అని ,ప్రమాదం వచ్చినప్పుడు సురక్షితంగా వ్యవహరించడం మన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని తో పాటుగా కోఆర్డినేటర్ రవళి ప్రియ, ఏవో శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, పాఠశాల సిబ్బంది, ఫైర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులందరు ఓటరుగా నమోదు చేసుకోండి.

కందుకూరు ఏఈఆర్ఓ జగదీశ్వర్ రెడ్డి,

మహేశ్వరం అక్టోబరు 24, (ది క్రైమ్ న్యూస్) : మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కందుకూరు ఆర్డిఓ ఏఈఆర్ఓ జగదీశ్వర్ రెడ్డి సూచించారు. ఓటరు నమోదుకు ఫారం-18 సమర్పించేందు కు 2026 నవంబర్ 6వ తేదీ చివరి గడువు అని తెలిపారు. 2026 నవంబర్ 1వ తేదీ నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా తత్స మాన విద్యార్హత పొంది మూడేళ్లు పూర్తయిన పట్టభద్రులు ఓటరు నమోదుకు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన వారు ఆన్ లైన్లో సీఈవోతెలంగాణ. ఎన్ఐసీ. ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆఫ్ లైన్ విధానంలో సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో ఫారం-18 అందుబాటులో ఉంటుందని పేర్కొ న్నారు. దరఖాస్తుతోపాటు అవసరమైన విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఏఈఆర్ఓ జగదీశ్వర్ రెడ్డి కోరారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

టీజీపీఎస్ పరీక్షల నిర్వహణపై పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి

రామగిరి జేఎన్టీయూ కళాశాలలో భద్రతా ఏర్పాట్ల తనిఖీ

గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్) : టీజీపీఎస్ పరీక్షల నిర్వహణలో భద్రతా పరమైన లోపాలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి అక్కడి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరీక్షల సందర్భంగా చేపట్టిన భద్రతా చర్యలు, పోలీస్ బందోబస్తును సమీక్షించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా తీసుకున్న చర్యలను పరిశీలించి, కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షలకు వచ్చే అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటు హక్కు నమోదు చేయించాలి.

మహేశ్వరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వట్టెల మల్లేష్ యాదవ్.

మహేశ్వరం అక్టోబరు 24. (ది క్రైమ్ న్యూస్) : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేయించాలని మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టెల మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మహేశ్వరం మండల పరిధిలోని మన్ సాన్ పల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నరసింహ యాదవ్ కార్యాలయంలో బి ఎల్ ఏ ల ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ ఆరవ తేదీతో పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ ముగుస్తుంది అన్నారు. 2023 నవంబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు పట్టభద్రుల ఓటరు నమోదుకు అర్హులు అయితే వారందరికీ నమోదు ప్రక్రియ పై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గ్రామ సర్పంచులు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బిఎల్ఎల సమన్వయంతో పని చేస్తూ అర్హులను వీలైనంత త్వరగా గుర్తించి ఆన్ లైన్ లో ఓటు ను నమోదు చేయించాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డి స్వాగతిస్తున్నట్లు మల్లేష్ యాదవ్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన నాయకుడికి అవకాశం కల్పించి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఉప్పుగడ్డ తండ సర్పంచ్ నేనావత్ రాజు నాయక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ అల్లే కుమార్, గోపాల్ నాయక్, ఆవుల యాదయ్య, ప్రశాంత్ రెడ్డి, వరకల యాదయ్య, కూన యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

థాంగ్-టా విజేతలకు కలెక్టర్ అభినందన

జాతీయ స్థాయికి సనా తబసూమ్, మనోజ్ కార్తి ఎంపిక

సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ఘనత

సుల్తానాబాద్, అక్టోబర్24(ది క్రైమ్ న్యూస్): రాష్ట్రస్థాయి థాంగ్-టా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో పతకాలు సాధించి పాఠశాల కీర్తిని పెంచారు. పతకాలు సాధించిన విద్యార్థులను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సనా తబసూమ్, మనోజ్ కార్తిలను ఆయన ప్రశంసించారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ (రా+ఖీ) రాష్ట్రస్థాయి థాంగ్-టా పోటీల్లో అండర్-17 బాలుర విభాగంలో మనోజ్ కార్తి (-48 కిలోలు) బంగారు పతకం సాధించాడు. ఇదే విభాగంలో సంప్రిత్ (-52 కిలోలు), అద్వైత్ (-56 కిలోలు), సాత్విక్ (-75 కిలోలు) రజత పతకాలు గెలుచుకున్నారు. అండర్-17 బాలికల విభాగంలో కృషిక (-75 కిలోలు) రజతం, శ్రీ వర్షిణి (-48 కిలోలు) కాంస్య పతకం సాధించారు. అలాగే అండర్-14 బాలికల విభాగంలో సనా తబసూమ్ (-41 కిలోలు) బంగారు పతకం కైవసం చేసుకుంది. విద్యార్థుల విజయాలపై పాఠశాల చైర్మన్ మాట్లాడి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ , ఉపాధ్యాయులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. వీరంతా జాతీయస్థాయి లోనూ రాణించి మరిన్ని పతకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, సతీష్ ,విద్యార్థులు పాల్గొన్నారు

నా గెలుపుపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

- ఫొటోల కోసం వచ్చే వారు పద్ధతి మార్చుకోవాలి
- రామగిరి మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు చేతి సుధాకర్

రామగిరి, అక్టోబర్ 24(ది క్రైమ్ న్యూస్):- రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్‌లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌ను రామగిరి మండల వార్డు సభ్యుల ఫోరం నూతన కమిటీ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామగిరి మండల వార్డు సభ్యుల ఫోరం నూతన కమిటీ ?అధ్యక్షుడు: చేతి సుధాకర్,?వర్కింగ్ ప్రెసిడెంట్: యల్లారపు స్వామి,?గౌరవ అధ్యక్షుడు: మాదాసు శ్రీనివాస్,గౌరవ సలహాదారు: కలువల రఘుపతి, ఉపాధ్యక్షులు: పిడుగు సతీష్, కన్నూరి శశి కుమార్, ఆరెల్లి విజయ, సోమ శంకర్,?ప్రధాన కార్యదర్శులు: సుద్దాల కిరణ్, బండ సంపత్,సంయుక్త కార్యదర్శులు: నీలం శ్రీనివాస్, తాండ్ర ప్రశాంత్, గొనె రాము,సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్: చొప్పరి సంజీవ్ లను ఇతర కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చేతి సుధాకర్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుల ఆదేశాల మేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ పూర్తి సహకారంతోనే తాను విజయం సాధించానని స్పష్టం చేశారు. అయితే తన గెలుపుపై కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఆ ఆరోపణలు పూర్తిగా అబద్ధమని ఆయన ఖండించారు. ఎన్నికల్లో తాము నిజాయితీగా పోటీ చేసి గెలిచామని స్పష్టం చేశారు.?ఎన్నికల సమయంలో తనకు ఎలాంటి సహకారం అందించని వారు సైతం, తాను గెలిచిన తర్వాత సాయంత్రం వచ్చి ఫొటోలు దిగడం సరికాదని విమర్శించారు. అవకాశవాదంతో వ్యవహరించే అలాంటి వారు తమ పద్ధతి మార్చుకుంటే మంచిదని హితవు పలికారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎల్లే రామ్మూర్తి, మాజీ ఎంపీపీ అరెల్లి దేవిక కొమురయ్య గౌడ్ మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ఎరుకల బాపూరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒర్రె సదయ్య, మాదాసి శ్రీనివాస్, బండ సంపత్, ఆరెల్లి విజయ, రాము యాదవ్ మిగతా వాటితో సభ్యులు పాల్గొన్నారు.

అధికార పార్టీకి ఒక రూలు.. ప్రతిపక్షాలకు మరో రూలా?

మున్సిపల్ అధికారుల పక్షపాత వైఖరిపై మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ధ్వజం

మున్సిపల్ కమిషనర్‌కు వినూత్న లేఖ.. సమానత్వం పాటించాలని డిమాండ్



గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల తీరుపై మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చట్టాలు, నిబంధనలు కేవలం ప్రతిపక్షాలు, స్వచ్ఛంద సంస్థలు, సామాన్య ప్రజలకు మాత్రమే వర్తిస్తాయా, అధికార పార్టీ నాయకుల విషయానికి వచ్చేసరికి ఆ నిబంధనలు ఏమైపోతాయి, అని ఆమె నిలదీశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు అధికారికంగా లేఖ రాస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నగునూరి సుమలత రాజు లేవనెత్తిన ప్రధానాంశాలు ద్వంద్వ వైఖరి: కార్పొరేషన్ పరిధిలో ప్రతిపక్ష నాయకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు లేదా సామాన్యుల పుట్టినరోజు వేడుకల ఫ్లెక్సీలను గంటల వ్యవధిలోనే తొలగించి చింపివేస్తున్న అధికారులు. అధికార పార్టీ నాయకులు పెట్టే ఫ్లెక్సీల విషయంలో మాత్రం కనీసం స్పందించడం లేదు. ప్రజా భద్రతకు ముప్పు: అధికార పార్టీ నాయకులు ప్రధాన కూడళ్లలో, ట్రాఫిక్ సిగ్నల్స్‌కు అడ్డుగా, ప్రజలకు తీవ్ర ఆటంకం కలిగేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, దీనివల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనల్లో వివక్షకు నిదర్శనం : మొన్నటి కేటీఆర్ సభ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను గంటల వ్యవధిలోనే తొలగించిన అధికారులు. వినాయక నిమజ్జనం సమయంలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన ఫ్లెక్సీలను కూడా గంటల వ్యవధిలోనే తొలగించారు. కానీ, అదే నిమజ్జన వేడుకల్లో అధికార పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు మాత్రం అలాగే ఉండిపోయాయి. దీన్ని బట్టి అధికారులు అధికార పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతోంది. ప్రజల సొమ్ముతో జీతాలు: అధికారులు ఎవరికీ దాసోహం కాకుండా పక్షపాత ధోరణి విడనాడి నిబద్ధతతో పనిచేయాలి. ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే అధికారులకు జీతాలు వస్తున్నాయి తప్ప, ఏ ఒక్క పార్టీ నాయకుడూ తమ ఇంటి నుండి జీతాలు ఇవ్వడం లేదని గుర్తుంచుకోవాలి. అధికారులకు సవాల్ / డిమాండ్లు: ఇదే నిరంకుశ వైఖరి కొనసాగిస్తే ఊరుకోబోమని, ప్రతిపక్షాలకు కూడా ఫ్లెక్సీలు పెట్టుకునేందుకు అధికారికంగా అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరామని తెలిపారు. తాము ఏ ప్రాంతంలో ఫ్లెక్సీలు పెట్టుకుంటామో తెలిపి, దానికి సంబంధించిన రుసుములను కూడా అధికారికంగా చెల్లిస్తామని లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు. అధికారులకు దమ్ముంటే తాము రాసిన లేఖకు పర్మిషన్ ఇవ్వాలని, లేదంటే అధికార పార్టీతో సహా నగరంలో ఉన్న అన్ని ఫ్లెక్సీలను పూర్తిగా తొలగించి సమానత్వాన్ని పాటించాలని డిమాండ్ చేశారు. ?అధికారులు తమ పక్షపాత వైఖరిని మార్చుకోకపోతే ప్రజల తరపున తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

వరహాల చారి ఆధ్వర్యంలో చలో హైదరాబాద్

స్వర్ణకార శిఖరం బయలుదేరిన స్వర్ణకారులు

కరీంనగర్ టౌన్, అక్టోబర్24(ది క్రైమ్ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపు మేరకు హైదరాబాదు సరూర్నగర్ లో చేపట్టిన స్వర్ణకార బహిరంగ సభకు మానకొండూరు మండలం నుండి భారీగా తరలి వెళ్లారు.అనంతరం స్వర్ణకార కార్యవర్గ సభ్యులు వరాహల చారి మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలు జ్యువెలర్స్ షాపు పెట్టి చేతులు వృత్తులను స్వర్ణకారులను దెబ్బతీస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్ణకారులు వృత్తులు కోల్పోయి, నాన్న ఇబ్బందులు పడుతున్నారని, స్వర్ణాకర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బహిరంగ సభకు బయలుదేరిన వారు మానకొండూర్ స్వర్ణకార సంఘం సభ్యులు, జిల్లా స్వర్ణకార సభ్యులు, మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు కడార్ల రాజు, పూసాల సాయి కుమార్, రంగు వెంకటేష్, ఉప్పుల అంజన్న, మడుపు నరేష్ పాల్గొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది.

--యూట్యూబ్ జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్

రామగిరి,అక్టోబర్ 24(ది క్రైమ్ న్యూస్):- దుర్గామాత నిమజ్జన ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ప్రముఖ యూట్యూబ్ జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ అన్నారు. ఈ మేరకు శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని నిమజ్జనం సందర్భంగా పెద్ద ఎత్తున వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్, పాహిమా, తదితరులు హాజరయ్యారు. సందర్భంగా మేజిక్ శశి చేసిన అద్భుతాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమానికి మేజిక్ రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సందర్భంగా బుల్లెట్ భాస్కర్ మాట్లాడుతూ కార్యక్రమాలకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు . ప్రజల ఆదరణ తమకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఆదరిస్తున్న వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. అలాగే నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

సంపాదకీయం

జలసంరక్షణే శ్రీరామరక్ష

నీటిబొట్టును నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు ఎడారే.. ప్రజల బాధ్యతతో పాటు ప్రభుత్వాల చిత్తశుద్ధి అవసరం! ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పు లు తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి. ఇందులో ప్రధానంగా భారత్ లాంటి వ్యవసాయ ఆధారిత దేశాలను వణికిస్తున్న అతిపెద్ద సమస్య 'ఎల్‌నినో'. పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడం వల్ల ఏర్పడే ఈ పరిస్థితి.. మన దేశంలో రుతుపవనాల గమనాన్ని దెబ్బతీసి, తీవ్ర కరవు పరిస్థితులకు, అకాల వర్షాలకు కారణమవుతోంది. దీనివల్ల తాగునీటి ఎద్దడి, సాగునీటి కొరత, ఆహార సంక్షోభం, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఈ విపత్తును ఎదుర్కోవడానికి కేవలం ప్రభుత్వంపైనే భారం వేయకుండా.. ప్రభుత్వ యంత్రాంగం, సామాన్య ప్రజలు సంయుక్తంగా బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకవైపు ఆకాశం నుంచి కురిసిన వర్షపు నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది.. మరోవైపు గొంతు తడుపుకునేందుకు గుక్కెడు నీటి కోసం ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఒకప్పుడు నీటితో కళకళలాడిన చెరువులు నేడు కబ్జాలకు గురవుతున్నాయి. భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. బోర్లు ఎండిపోతున్నాయి. అయినా మన నీటి వినియోగపు అలవాట్లలో ఆశించిన మార్పు రావడం లేదు. ఈ పరిస్థితి ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదు.. మన నిర్లక్ష్యానికి కూడా అద్దం పడుతోంది. నీటి సంక్షోభం ముంచుకొచ్చిన తర్వాత పరిష్కారాల కోసం పరుగులు తీయడం కంటే, నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే నిజమైన అభివృద్ధి. తగ్గుతున్న జలవనరులు.. పెరుగుతున్న ముప్పు జలం లేనిదే జీవం లేదు. వ్యవసాయం, పరిశ్రమలు, ప్రజారోగ్యం, పర్యావరణం.. ఇలా ప్రతి రంగానికీ నీరే ఆధారం. కానీ పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, భూగర్భజలాల అధిక వినియోగం, చెరువులు కుంటల ఆక్రమణలు, వర్షపు నీటి సంరక్షణలో నిర్లక్ష్యం జలవనరులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి. పట్టణాల్లో కాంక్రీటు నిర్మాణాలు విస్తరించడంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశాలు తగ్గుతున్నాయి. గ్రామాల్లో సంప్రదాయ జలవనరుల నిర్వహణ బలహీనపడుతున్న ప్రాంతాల్లోనూ నీటి లభ్యత సమస్యగా మారుతోంది. వర్షాలు పడినప్పుడు నీటిని నిల్వ చేసుకోలేకపోవడం, ఎండాకాలంలో నీటి కోసం ఇబ్బందులు పడటం మన జల నిర్వహణలోని లోపాలను స్పష్టం చేస్తున్నాయి. భూమిలోకి చేరుతున్న నీటికంటే బోర్లద్వారా తోడుతున్న నీరు ఎక్కువైతే భూగర్భజలాల మట్టం తగ్గిపోవడం తప్పదు. దీని ప్రభావం తాగునీటి సరఫరాపైనే కాకుండా వ్యవసాయ ఉత్పత్తి, రైతుల ఆదాయం, కుటుంబాల ఆర్థిక పరిస్థితిపైనా పడుతుంది. ప్రతి ఇంటి నుంచే మార్పు మొదలవ్వాలి. నీటి సమస్యను ప్రభుత్వం మాత్రమే పరిష్కరించలేదని, ప్రజలు మాత్రమే పరిష్కరించలేరని గుర్తించాలి. ఇరువురి భాగస్వామ్యం తప్పనిసరి. వర్షాకాలంలో ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని సేకరించి భూమిలోకి ఇంకేలా చేయడానికి ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సేకరణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. నీటి సంరక్షణ అంటే నీటిని తక్కువగా వినియోగించడం మాత్రమే కాదు.. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాలను పెంచడం, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా ఉపయోగించడం కూడా. ప్రభుత్వాల బాధ్యత మరింత కీలకం. జలసంరక్షణలో ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా ఫలితాలు కనిపించే చర్యలు చేపట్టాలి. ముందుగా గ్రామాలు, పట్టణాల్లోని చెరువులు, కుంటలు, కాలువలు, ఇతర సహజ జలవనరులపై సమగ్ర సర్వే నిర్వహించాలి. ఆక్రమణలను చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా తొలగించి, నీరు చేరే మార్గాలను పునరుద్ధరించాలి. అవసరమైన చోట పూడికతీత చేపట్టి, చెరువుల నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి. వర్షపు నీరు సహజంగా ప్రవహించే మార్గాలు మూసుకుపోకుండా చర్యలు తీసుకోవాలి. కొత్త భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు అయ్యేలా చూడాలి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల్లో ఈ వ్యవస్థల నిర్వహణను పర్యవేక్షించాలి. ఇంకుడు గుంతలు నిర్మించడం వరకే కాకుండా అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్నది కూడా పరిశీలించాలి. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు తమ పరిధిలోని నీటి లభ్యత, వినియోగం, వృథా, భూగర్భజలాల పరిస్థితిని అంచనా వేసి స్థానిక జల ప్రణాళికలు రూపొందించాలి. తాగునీటి పైపుల లీకేజీలను త్వరగా సరిచేయాలి. నీటి సరఫరాలో జరిగే నష్టాలను తగ్గించాలి. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాలి. వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని మెరుగుపరచడం అత్యవసరం. రైతులకు బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి సూక్ష్మ సేద్య పద్ధతులపై అవగాహన కల్పించాలి. నేల స్వభావం, వర్షపాతం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా శాస్త్రీయ సలహాలు అందించాలి. అవసరానికి మించి నీటిని పెట్టకుండా పంట అవసరాన్ని బట్టి సాగునీటిని అందించే పద్ధతులను ప్రోత్సహించాలి. చెరువులు, కుంటలు, చిన్న నీటి నిల్వ కేంద్రాలను పునరుద్ధరించి వర్షపు నీటిని వ్యవసాయానికి ఉపయోగపడేలా చేయాలి. రైతులకు సాంకేతిక సహాయం, శిక్షణ, సూక్ష్మ సేద్య పరికరాలకు తగిన ప్రోత్సాహకాలు అందించాలి. మరిన్ని కనుగొనండి వార్తాపత్రిక యాక్సెస్ ప్రాంతీయ వార్తలు సేవ రాష్ట్ర వార్తలు సేవ మురుగునీటిని శుద్ధి చేసి, తాగునీరు అవసరం లేని పారిశ్రామిక, ఇతర పనులకు ఉపయోగించే వ్యవస్థలను పట్టణాల్లో బలోపేతం చేయాలి. జలసంరక్షణకు జవాబుదారీతనం అవసరం ప్రభుత్వాలు పథకాలు ప్రకటించడం, నిధులు కేటాయించడం మాత్రమే సరిపోదు. వాటి అమలును నిరంతరం పర్యవేక్షించాలి. స్థానిక ప్రజలు, రైతు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను పర్యవేక్షణలో భాగస్వాములను చేయాలి. ఈ రోజు మనం కాపాడే ప్రతి నీటి బొట్టు రేపటి తరాల జీవనానికి భరోసా కావాలి. నీటి కోసం భవిష్యత్తులో యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి రాకుండా ఉండాలంటే, ఈ రోజే జలసంరక్షణకు నడుం బిగించాలి. ప్రభుత్వాలు బాధ్యతతో ముందడుగు వేయాలి.. ప్రజలు భాగస్వాములు కావాలి.. జలసంరక్షణ ప్రతి ఇంటి సంకల్పంగా, ప్రతి గ్రామం లక్ష్యంగా, ప్రతి ప్రభుత్వ వ్యవస్థ కర్తవ్యంగా మారాలి. నీటిని కాపాడుకుందాం.. భవిష్యత్తును నిలబెట్టుకుందాం!

అదుపు తప్పుతున్న నిత్యావసర ధరలు

దిగుమతులతో రైతులకు దక్కని గిట్టుబాటు

న్యూఢిల్లీ,మార్చి8(ఆర్ఎన్ఎ): దేశంలో ప్రభుత్వాలు అచేతనంగా ఉన్నాయా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. ఈ దేశంలో ఏం జరిగినా పట్టించుకోని రీతిలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ప్రధానంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా..ఎక్కడ లోపం ఉందో గుర్తించడం లేదు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. అయితే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పరుగులు పెడుతున్నాయి. ఉల్లిపాయలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. దిగుమతుల కారణంగానే ఇలా జరుగుతోందని మహారాష్ట్రలో రైతులు ఆందోళనలకు దిగారు. ఉల్లిపాయలకు గగిట్టుబాటు ధరలు లేవని కర్నూలు జిల్లాలో ఆందోళనలు చేస్తూనే ఉంటారు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చికి గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు తదితర జిల్లాల్లో ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. పసుపు ధరలు గిట్టుబాటు కావడం లేదని నిజామాబాద్ తదితర జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, దేశానికి అసవరమైన ఉత్పత్తులను పెంచే ప్రయత్నాలు చేయడం లేదు. దేశంలో వరి విపరీతంగా సాగవుతున్నా బియ్యం ధరలు తగ్గడం లేదు. గిట్టుబాటు ధరలు లేవని రైతులు అంటుంటే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. లోపం ఎక్కడో పాలకులు గుర్తించడం లేదు. ప్రజలకు నిత్యావసరాలను తక్కువ ధరలకు అందించే ఏర్పాట్లు చేయడం లేదు. మన వ్యవసాయ భూమలును మన ప్రజలకు అవసరమైన పంటలు పండించేలా మార్చడం లేదు. దేశానికి సమగ్ర వ్యవసాయ విధానం లేకపోవడం వల్లనే ఇలాంటి దుష్ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్యాస్ ధరలను పెంచి వంటింట్లో అమ్మకు సెగ పెట్టారు. నిత్యావ సర ధరలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, యూరియా అందడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. మన నేలలు నూనెగింజలకు అనుకూలంగా ఉన్నా నువ్వులు, వేరుశనగ, కుసుమ, పొద్దు తిరుగుడు పంటలను ప్రోత్సహించడం లేదు. వీటిని ప్రోత్సహించి రైతులకు చేదోడు వాదోడు గా ఉండాల్సన ప్రభుత్వాలకు ప్రణాళిక లేకుండా పోయింది. అదే పనిగా దిగుమతుల మీద ఆధారపడడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. కృత్రిమ కొరత సృష్టించి అందినకాడికి దండుకుం టున్నారు వ్యాపారులు. నిత్యావసరాల ధరలు అమాంతం పెరిగిపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయాలను సీరియస్‌గా తీసుకోవాలి. ప్రజలను దోచుకుంటున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

అభివృద్ధికి పెద్దపీట వేసిన కెసిఆర్

వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చాం ఇప్పుడేమో తిరోగమన చర్యలు: వేముల

నిజామాబాద్,మార్చి8 : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తిరోగమన చర్యలతో తెలంగాణ పురోగతని అడ్డుకుంటున్నారని బాల్‌ఒండ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అభిప్రాయపడ్డారు. కెసిఆర్ గతంలో అన్నిరంగాల్లో ప్రగతని చూపినా, ఆరంగాలను పూర్తిగా విస్మరించి, విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కెసిఆర్ కృషి ఫలితంగా పదేళ్ల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం...అభివృద్ధి, సంక్షేమం వైపు వడివడిగా అడుగులు వేసిందని అన్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయగా, ఇందులో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులు పెంచారు. ప్రత్యేకంగా దళితబంధు పథకం, బీసీ, మైనార్టీ, బ్రాహ్మణ, గౌడ, మహిళలకు సంక్షేమ పథకాల కొనసాగింపు వంటివి ప్రజలకు మేలు చేకూర్చాయి. సాగు, సంక్షేమంలో ముందుకు తీసుకుని వెళ్లామని వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు ఊరట కలిగించేందుకు ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అమలు చేసిందని అన్నారు. గొల్ల, కురుమలను ఆదుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 2017 లో సబ్సిడీ గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టింది. అదేవిదంగా పశు సంవర్థకశాఖలోని పలు పథకాలు, మత్స్య శాఖకు చెందిన పథకాలకు సైతం నిధుల కేటాయింపు జరిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన, మహిళా, అటవీ విశ్వవిద్యాలయాలతో జిల్లాకు సైతం ప్రయోజనం చేకూరింది. కెసిఆర్ అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత నిచ్చారు. సాగు, తాగునీటి రంగాలకు నిధుల కేటాయింపు పెరిగిందని వేముల అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇచ్చామని అన్నారు. అయితే కాళేశ్వరాన్ని ఎండబెట్టి చుక్కనీరు రాకుండా చేయడంతో ఇప్పుడు సాగునీటి, తాగునీటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు.

జెన్ జీకి ఇష్టమయ్యే యాక్షన్ సన్నివేశాలతోఆదర్శ కుటుంబం...

హైదరాబాద్, అక్టోబరు 24 : సంక్రాంతికి వస్తున్నాం' లాంటి భారీ బ్లాక్ బస్టర్ హిట్ ని అందుకున్న తర్వాత విక్టరీ వెంకటేష్ నటించిన 'ఆదర్శ కుటుంబం' చిత్రం ఎట్టకేలకు విడుదలకు నోచుకుంది. అక్టోబర్ 2 న గాంధీ జయంతి సందర్భంగా ఈ చిత్రాన్ని విడుదల చేద్దామని అనుకున్నారు. కానీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చాలా వరకు బ్యాలన్స్ ఉండడం తో అక్టోబర్ 9 కి వాయిదా వేశారు. అప్పటికీ కూడా వర్క్ పూర్తి అవ్వకపోవడం తో , ఇప్పుడు ఈ చిత్రం అక్టోబర్ 30 న విడుదలకు సిద్ధమైంది. కాసేపటి క్రితమే ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్ ని ఒక గ్రాండ్ లాంచ్ ఈవెంట్ తో విడుదల చేశారు. ఈ ట్రైలర్ కి ఫ్యాన్స్ , ఆడియన్స్ నుండి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రతీ షాట్ లోనూ త్రివిక్రమ్ మార్క్ పంచు డైలాగ్స్ ఉన్నాయి.ఒక మధ్య తరగతి కుటుంబం అనుకోని క్రిమినల్ కేసులో ఇరుక్కోవడం , ఆ కారణం చేత ఆ కుటుంబానికి ఎదురైనా సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టుగా ట్రైలర్ ని చూస్తుంటే అర్థం అవుతోంది. ఈ చిత్రం లో నారా రోహిత్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఆయన డైలాగ్స్ కూడా చాలా బాగున్నాయి. ఒకపక్క త్రివిక్రమ్ మార్క్ కామెడీ , ఎమోషన్స్ ఉంటూనే , మరోపక్క జెన్ జీ ఆడియన్స్ కి బాగా ఇష్టమయ్యే యాక్షన్ సన్నివేశాలను కూడా ఈ చిత్రం లో జోడించినట్టు ట్రైలర్ ని చూస్తుంటే అర్థం అవుతోంది. ఇక తమన్ ఎప్పటి లాగానే తన మార్క్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో అదరగొట్టేసాడు అనే చెప్పొచ్చు. ఓవరాల్ గా ఒక పర్ఫెక్ట్ కమర్షియల్ ఎంటర్టైనర్ లాగా అనిపిస్తోంది. క్లిక్ అయితే వెంకటేష్ కెరీర్ లో మరో 300 కోట్ల గ్రాస్ సినిమా వచ్చి చేరుతుందని బలమైన నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు ట్రేడ్ విశ్లేషకులు. ఇప్పటికే ఈ చిత్రం నుండి రెండు పాటలు విడుదలై మంచి రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ ట్రైలర్ ఈ చిత్రం బజ్ ని మరింత పెంచేలా ఉందని అంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. ఓవర్సీస్ లో మొదట్లో ఈ చిత్రానికి ఆశించిన స్థాయి హైప్ లేదు. కానీ ఇప్పుడు మాత్రం మంచి హైప్ తో విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఓవరాల్ గా వెంకటేష్ కెరీర్ లోనే బెస్ట్ ఓపెనింగ్స్ ని రాబట్టే సినిమాగా నిలుస్తుందని అంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మరి ఆ అంచనాలను ఈ చిత్రం అందుకుంటుందో లేదో తెలియాలంటే మరో వారం రోజులు ఎదురు చూడాల్సిందే.

నిదానంగా ఎమ్మెల్సీ ఎన్నికలకోసం ఓటర్ల నమోదు

హైదరాబాద్, అక్టోబరు 24 : తెలంగాణలో త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకోసం ఓటర్ల నమోదు ప్రక్రియ జరుగుతోంది. చదువుకున్న నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, ఐటీ నిపుణులు అధికంగా ఉండే రాజధాని హైదరాబాద్‌లో ఓటర్ల నమోదు ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. దీనికి విరుద్ధంగా, నల్గొండ- ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గంలో మాత్రం ఓటర్ల నమోదు ఉత్సాహంగా సాగుతోంది. నవంబర్ 6 నాటికి ఓటర్ల నమోదుకు తుది గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఓటర్ల నమోదులో విఫలమవుతుండడంపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్ నగర్ నియోజకవర్గంలో కేవలం 1,91,360 దరఖాస్తులు మాత్రమే అందగా, నల్గొండ- ఖమ్మం-వరంగల్ నియోజకవర్గంలో ఏకంగా 2,44,349 దరఖాస్తులు వచ్చాయి. హైదరాబాద్ పరిధిలోని రంగారెడ్డి జిల్లాలో 53,491 దరఖాస్తులు, మేడ్చల్ లో 37,364, హైదరాబాద్ జిల్లాలో 22,535, వికారాబాద్ లో 15,020 చొప్పున నమోదయ్యాయి. ఇక రెండో నియోజకవర్గానికి వస్తే? నల్గొండలో 46,038, సూర్యాపేటలో 31,512, ఖమ్మంలో 37,848 దరఖాస్తులతో గ్రామీణ-అర్బన్ మిశ్రమ ప్రాంతాలు అగ్రస్థానంలో నిలిచాయి. 2021 ఓటర్ల జాబితాతో పోలిస్తే అప్పట్లో హైదరాబాద్ నియోజకవర్గంలో 5.31 లక్షలు, నల్గొండ నియోజకవర్గంలో 5.05 లక్షల మంది ఓటర్లు ఉండేవారు. అయితే, ప్రస్తుత గణాంకాలు కేవలం అందిన దరఖాస్తులను మాత్రమే సూచిస్తున్నాయని, ఇవి తుది ఓటర్ల జాబితా వచ్చేసరికి మారే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారుఓటర్ల నమోదు ప్రక్రియ మందకొడిగా సాగడానికి ప్రధాన కారణం రాజకీయ పార్టీల వైఫల్యమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. పండుగ వాతావరణం, ఇతర రాజకీయ కార్యక్రమాలతో బిజీగా ఉన్న పార్టీలు పట్టభద్రుల నమోదుపై దృష్టి పెట్టడంలో విఫలమయ్యాయి. ముఖ్యంగా అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కేవలం సాధారణ ఎన్నికలు, స్థానిక సంస్థల పైనే దృష్టి సారిస్తుండటంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాముఖ్యతను క్రింది స్థాయి క్యాడర్‌కు చేరవేయడంలో చొరవ చూపడం లేదు. హైదరాబాద్‌లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి స్థిరపడిన నిపుణులు, ఐటీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ, నివాస ధృవీకరణ పత్రాలు సమర్పించడంలో ఉండే నిబంధనలు, అవగాహన లోపం ఓటర్ల నమోదును దెబ్బతీస్తున్నాయి. పార్టీల యంత్రాంగం బూత్ స్థాయి నుంచి పట్టభద్రులను మొబిలైజ్ చేయడంలో విఫలమవడం వల్లనే అర్హులైన లక్షలాది మంది ఓటు హక్కుకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడింది.ఎమ్మెల్సీ ఎన్నికలు కేవలం చట్టసభల ప్రాతినిధ్యం మాత్రమే కాదు, రాబోయే రాజకీయ పరిణామాలకు ఒక రిఫరెండమ్‌గా భావిస్తారు. పట్టభద్రుల నియోజకవర్గాల్లో విజయం సాధించడం ద్వారా మేధావి వర్గం తమవెంట ఉందనే సంకేతాలను రాజకీయ పార్టీలు పంపాలనుకుంటాయి. అయితే, హైదరాబాద్ వంటి ప్రతిష్టాత్మక నియోజకవర్గంలో ఓటర్ల నమోదు పట్ల చూపుతున్న నిర్లక్ష్యం ఆయా పార్టీల బలాన్ని బలహీనపరిచే అవకాశం ఉంది. రానున్న కొద్ది రోజుల్లో పార్టీలు తమ వ్యూహాలను మార్చుకుని, అర్హులైన పట్టభద్రులతో దరఖాస్తులు పూర్తి చేయించడంలో ఎంతవరకు సఫలమవుతాయనే అంశంపైనే ఎన్నికల ఫలితాలు ఆధారపడి ఉంటాయి.

నైతికబలమే ఆత్మశక్తి

ప్రభువు చుట్టూ ప్రజలు తండోపతండాలుగా ఉండేవారు. ఆయన సన్నిధిలో ఆకలి నిద్రలు మరచి పులకించిపోయేవారు. ప్రభువు పలుకులే వారికి దివ్యౌషధాలు. అలాంటి వారిని అప్పుడప్పుడూ కొందరు అహంకారులు పట్టి పీడించేవారు. వారిపై దౌర్జన్యానికి పాల్పడేవారు. అయినా వారంతా మొక్కవోని ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ప్రభువు దగ్గరే అచంచలమైన దీపాల్లా వెలుగుతుండేవారు. వారిని చూసి జాలిపడిన ప్రభువు.. 'ఆత్మవిషయమై దీనులైన మీరు ధన్యులుబీ పరలోకరాజ్యము మీదే' అని ఊరట కలిగించేవారు. ప్రభువు కొండమీద కూర్చొని అలా పలుకుతుంటే, చిన్నగా జాలువారే అమృతధారలు వారిలో జీవం ఉప్పొంగించేవి. అలా ఆయన మాటలు దుఃఖపడే వారిని ఓదార్చేవి. నీతి కోసం నిలబడే నైతిక బలమే ఆత్మశక్తిని, తృప్తినీ ఇస్తాయని ప్రభువు వారికి బోధిస్తుండేవారు. ప్రభువు బోధనలు ఆధ్యాత్మిక, భౌతిక, తాత్వికతకు మూలబీజాలుగా ఉండేవి. ఎందరెందరో బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు చిగురింపజేసేవి. బాధితుల మనసుకు సాంత్వన చేకూర్చేవి.



ఆధ్యాత్మికం

స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింగ్ రావు దంపతులు.

ధర్మపురి, అక్టోబర్ 24, (ది క్రైమ్ న్యూస్) : ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానం నకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారిని శనివారం దర్శించుకున్నారు. వీరికి ముందుగా దేవస్థాన సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో మేల తాళాలతో స్వాగతం పలికిన పిదప ప్రతి నిత్యం జరుగు శ్రీ స్వామివారి అభిషేకం, నారసింహ హోమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం పక్షాన శ్రీ స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం చిత్రపటం దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ రత్న పద్మావతి, స్థానిక మెజిస్ట్రేట్ యోగి జానకి, స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్, బుగ్గారం, వెల్గటూర్ సబ్ ఇన్స్పెక్టర్స్ శ్రీకాంత్, ఉదయ్ కుమార్, సూపరింటెండెంట్ అల్వాల శ్రీనివాస్ వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ఓంకార శర్మ, ముఖ్య అర్చకులు రమణయ్య, అర్చకులు నంబి నరసింహమూర్తి, అభిషేకం పురోహితులు బొజ్జా సంతోష్ కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్ మరియు సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి

- రామగుండం నియోజకవర్గ సమస్యలు, సింగరేణి కార్మికుల అంశాలపై చర్చ

గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్) : రామగుండం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామగుండం నియోజకవర్గ నాయకులు వ్యాల హరీష్ రెడ్డి శనివారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు దసరా పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామగుండం నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఇరువురు చర్చించారు. అదేవిధంగా సింగరేణి బొగ్గు గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమం, కార్మికుల హక్కులకు సంబంధించిన అంశాలను కూడా హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. రామగుండం పారిశ్రామిక ప్రాంత అభివృద్ధితో పాటు సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గ ప్రజల సమస్యలు, సింగరేణి కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై పార్టీ నాయకత్వంతో చర్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

వైనాలను పరామర్శించిన గ్రంథాలయ జిల్లా చైర్మన్

రామగిరి,అక్టోబర్ 24(ది క్రైమ్ న్యూస్):- కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజును, హనుమకొండ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ వైనాల వినోద్ లను పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తో పాటు పలువురు శనివారం పరామర్శించారు. గత నాలుగు రోజుల క్రితం వైనాల రాజు తండ్రి వైనాల సాంబయ్య మృతి చెందారు. దీంతో సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాంబయ్య ఆత్మకు శాంతి కలగాలని వారు ప్రార్థించారు. సాంబయ్య కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన తోపాటు పలువురు వేరువేరుగా పరామర్శించారు. ఇందులో కమాన్ పూర్ ఎంపీడీవో సాదినేని ప్రియాంక, సుల్తానాబాద్ ఏఎంసీ చైర్మన్ మినుమాల ప్రకాష్ రావు, మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, కాళేశ్వరం డైరెక్టర్ కాటం సత్యం, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకుడు అవినాష్ గౌడ్, ముస్త్యాల రమేష్,ముస్త్యాల రాజన్న దున్నపోతుల రాజయ్య, రామగుండం శ్రీనివాస్, పిల్లలమర్రి రమేష్, సుల్తానాబాద్ మాజీ కౌన్సిలర్ రఫీక్, కుమార్, లల్లు, వైనాల బాపు, ఉన్నారు.

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

హబ్సిగూడ, ఉప్పల్ జంక్షన్లను పరిశీలించిన ఎంఎంసీ కమిషనర్

మేడ్చల్, అక్టోబర్ 24(ది క్రైమ్ న్యూస్): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, రహదారుల విస్తరణ, మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం హబ్సిగూడ ఎక్స్‌రోడ్స్, ఉప్పల్ ఎక్స్‌రోడ్స్ ప్రాంతాల్లో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులు, రహదారుల అభివృద్ధి పనులు, ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు. నాచారం సర్కిల్ పరిధిలోని హబ్సిగూడ ఎక్స్‌రోడ్స్ వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు జంక్షన్ అభివృద్ధి, రహదారుల విస్తరణ అవకాశాలను పరిశీలించారు. వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సాధ్యమైన ప్రాంతాల్లో కాలనీల అంతర్గత రహదారుల మీదుగా వాహనాలను మళ్లించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాలపై వాహనదారులకు స్పష్టమైన సమాచారం అందించేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్ ఎక్స్‌రోడ్స్‌ను పరిశీలించిన కమిషనర్ ప్రతిపాదిత ఉప్పల్ ఫ్లైఓవర్‌కు అనుసంధానంగా మెట్రో రైలు కారిడార్‌కు సమాంతరంగా ఉన్న ఎడమ, కుడి వైపు అప్రోచ్ రహదారుల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ రహదారుల అభివృద్ధికి అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలను ప్రాజెక్ట్స్, ఇంజినీరింగ్ బృందంతో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఉన్న అవసరాలను గుర్తించి, సంబంధిత అధికారులు సమన్వయంతో తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. ఉప్పల్ ప్రాంతంలో రహదారి అనుసంధానాన్ని మెరుగుపరచడంతోపాటు వాహనాల రాకపోకలు సులభతరం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా పనులు ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్ రావు, ఉప్పల్, నాచారం సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు ఆనంద్, నిత్యానంద్, ఆర్అండ్‌డీ/పీ విభాగం అధికారులు, డిప్యూటీ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, యూబీడీ విభాగం అధికారులు, రామ్కీ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, సురక్షితమైన ప్రయాణం, సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ సౌకర్యాలు అందించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు.

కుషాయిగూడ బస్‌స్టాండ్‌లో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం

బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు..
ఆర్టీసీ బస్సుల రాకపోకలకు ఆటంకం కలిగించొద్దు

మేడ్చల్, అక్టోబర్ 24(ది క్రైమ్ న్యూస్) : రోడ్డు ప్రమాదాల నివారణతోపాటు ట్రాఫిక్ సమస్యలను తగ్గించే లక్ష్యంతో కుషాయిగూడ బస్‌స్టాండ్ వద్ద ట్రాఫిక్ పోలీసులు 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్ల వద్ద వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అవగాహన కల్పించారు. కుషాయిగూడ బస్‌స్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్టీసీ బస్సులు బస్‌స్టాండ్‌లోకి వచ్చేందుకు, ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్లేందుకు వీలుగా బస్ బేను ఖాళీగా ఉంచాలని సూచించారు. బస్సులు నిలిపే ప్రదేశాల్లో ఇతర వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల బస్సుల రాకపోకలకు ఆటంకం కలగడంతోపాటు ప్రయాణికులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని తెలిపారు. బస్ బేను ఆక్రమించకుండా, ఆర్టీసీ బస్సులు సజావుగా రాకపోకలు సాగించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. బస్‌స్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించడం ద్వారా రద్దీని తగ్గించవచ్చని వివరించారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ నరేందర్‌రావు, ట్రాఫిక్ ఇన్‌చార్జి మల్లేష్, ఎస్ఐ మధు పాల్గొన్నారు.

అమీన్ పూర్ పలు కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించండి

అధికారులకు ఫిర్యాదు చేసిన సంగారెడ్డి జిల్లా బిజెపి వాణిజ్య విభాగం కన్వీనర్ కొండా లక్ష్మణ్

సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)అమీన్ పూర్ లో గల పలు కాలనీలో ఉన్న సమస్యలపై, అమీన్ పూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు, కొత్తపల్లి రమేష్, వాణి నగర్ దర్శన్ నగర్ ఆర్టీసీ కాలనీ హెచ్ఎంటి కాలనీ స్వర్ణపురి కాలనీలో పర్యటించి అక్కడున్న సమస్యలు ఆ కాలనీ వాసులతో చర్చించి వారి సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరలో పరిష్కారం అయ్యేట్టు చూస్తామని తెలిపారు. ముఖ్యంగా వారికి ఉన్న సమస్యలు రోడ్లు డ్రైనేజీ పారిశుద్ధ్యం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నీటి చోరీ వాటర్ ట్యాంకర్లు కాలనీలో ఉన్న బెల్టు షాపులు. అమీన్ పూర్ జిహెచ్ఎంసి కమిషనర్ కు పై సమస్యలు వివరించి మీరు తక్షణమే స్పందించి పరిష్కారం అయ్యేట్టు చూడాలని కోరారు. ఎమ్మార్వో అమీన్ పూర్ని కూడా ఉన్న సమస్యలపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి తక్షణమే సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. సంగారెడ్డి జిల్లా బిజెపి వాణిజ్య విభాగం కన్వీనర్ కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూడమని ఎమ్మెల్సీ అంజిరెడ్డి దృష్టికి సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్ పొల్లూరి శ్రీకాంత్ ధర్మపురి రవి కొత్తపల్లి శీను పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సీపీ గౌష్ ఆలం వార్షిక తనిఖీ..

- ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలే లక్ష్యం..
పోలీసింగ్ మరింత పటిష్టం చేయాలి

హుజూరాబాద్, అక్టోబర్ 24 (ది క్రైమ్ న్యూస్) : హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. స్టేషన్‌కు చేరుకున్న సీపీకి హుజూరాబాద్ ఏసీపీ మాధవి, ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని సీపీ స్వీకరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు, కేసుల వివరాలను సీపీ సమగ్రంగా పరిశీలించారు. పోలీస్ సిబ్బంది విధులు, క్షేత్రస్థాయిలో వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మరింత పారదర్శకత, వేగం పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కేసు ఆస్తుల భద్రత, రికార్డుల క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల వ్యవస్థ కీలకమని పేర్కొంటూ, పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని నిఘా కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాలు, ఆధునిక పోలీస్ పరికరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఉపయోగంలో లేని పాత సామగ్రిని కమిషనరేట్‌కు తరలించి పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడికి సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సీపీ గౌష్ ఆలం సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సబితా ఇంద్రారెడ్డి తీరు మార్చుకొని అభివృద్ధికి సహకరించు.

లేదంటే రాబోయే రోజుల్లో నీకు పుట్టగతులుండవు.
కందుకూరు మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి.

మహేశ్వరం అక్టోబరు 24, (ది క్రైమ్ న్యూస్), :స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రరెడ్డి తీరు మార్చుకొని అభివృద్ధికి సహకరించాలని కందుకూరు మాజీ జడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి సూచించారు. శనివారం కందుకూరు మండల కేంద్రంలో ఆయన మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావట్ కృష్ణ నాయక్ తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అభివృద్ధిని చూసి ఓర్వలేక సబితా ఇంద్రారెడ్డి విషం కక్కుతున్నారని ఆయన విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో పలు గ్రామాలను సైతం విలినం చేయకుండా సబితారెడ్డి అడ్డుకుంటుదని ఆయన ఆరోపించారు. సబితా ఇంద్ర రెడ్డికి మంత్రి పదవి పోయాక ఏమి చేయాలో తెలియక తిన్నింటి వాసాలు లెక్కబెడుతుందని ఆయన విమర్శించారు. ప్రపంచానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీలో పరిశ్రమలు నెలకొల్పాలంటే అందుకు తగ్గట్టుగానే భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గంలో పర్యటించి జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించి మాట్లాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ట్రస్మా పటాన్ చేరు నియోజకవర్గ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా రొండోవ సారి ఏకగ్రీవంగ ఎన్నికైన జి.సాయి తేజ

సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్)పటాన్ చేరు నియోజకవర్గ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా 2026 నుండి 2028 . సంవత్సరం వరకు ట్రస్మ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇతర వర్గాన్ని స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నియోజవర్గ స్థాయిలో నూట యాబై ఒక స్కూళ్ల ప్రతినిధులు సమక్షంలో ఎన్నికలు నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నిర్వహణకు ఎన్నికల పరిశీలకునుగా ,రాష్ట్ర కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి ఇరువురు విచ్చేసి హాజరైన విద్యా సంస్థల చైర్మన్లు తో చర్చించి ఎన్నికలు సజావుగా నిర్వహించారు ఏకగ్రీవంగా రెండవసారి ట్రాస్మా స్కూల్ అసోసియేషన్ అధ్యక్షునిగా జి. సాయి తేజ(విద్యానికేతన్ హై స్కూల్ పటాన్ చేరు) కార్యదర్శిగా కే. నరసింహ(శ్రీ చైతన్య హై స్కూల్ పటాన్ చేరు) కోశాధికారిగా కే.లక్ష్మీపతి(సాయి మోడల్ హై స్కూల్ ఆర్సిపురం) వర్కింగ్ అధ్యక్షునిగా తేజ్వాని (టాలెంట్ స్కూల్ అమీన్పూర్) స్పోర్ట్స్ సెక్రటరీగా జి మహేష్ టయూరో కిడ్స్ స్కూల్, పఠాన్ చెరువు వీరిని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందని తెలిపారు, అనంతరం అధ్యక్షుడు సాయి తేజ మాట్లాడుతూ 2026 నుండి 2028 విద్యా సంవత్సరానికి రొండోవ సారి అధ్యక్షునిగా బాధ్యత ఇచ్చినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు, కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడుతూ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ ని తయారుచేసి, ప్రతి నెలలో కార్యక్రమాలను నిర్వహిస్తాము, ఇప్పటికే సామాజిక కార్యక్రమంలో ట్రాస్మా పటాన్చెరువు నియోజకవర్గం శాఖ ముందంజ ఉందని తెలియజేశారు, సంగారెడ్డి జిల్లాలో ట్రస్మా స్కూల్ అసోసియేషన్ మంచి పేరు ఉన్నది రానున్న రోజులలో స్కూల్ అసోసియేషన్ తరపున ఎదురైనా సమస్యల్ని, పరిష్కరిస్తూ న్యాయం చేస్తామని ట్రస్మా స్కూల్ అసోసియేషన్ కి మంచి గుర్తింపును తీసుకువచ్చేలా మనందరం కలిసి కట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన ట్రస్మా స్కూల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, మరియు పటాన్ చెరువు నియోజకవర్గ స్కూల్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు స్థానికులకే 80% ఉద్యోగావకాశాలు ఇవ్వాలి

- కంపెనీ ఉద్యోగులకు స్థానికులకు పెద్దపీట వేయాలి.

- ఓసి-వన్ పూర్తిస్థాయి ప్రైవేటీకరిస్తే ఊరుకునేది లేదు.

-కాంట్రాక్టు దక్కించుకున్న శుషి కంపెనీ కి టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి డిమాండ్.

రామగిరి, అక్టోబర్ 24(ది క్రైమ్ న్యూస్):- ఓబి కాంట్రాక్టు దక్కించుకున్న సుశి ఇన్రా కంపెనీ కీ భూములు ఇచ్చి నష్టపోయిన కుటుంబాలకు, అలాగే ఆ ప్రాంత నిరుద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వడం భూనిర్వాసితులకు స్థానికులకే 80% ఉద్యోగావకాశాలు ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నదనీ లేనిపక్షంలో ఓబీ పనులను జరగనివ్వబోమని ఓబి కాంట్రాక్టర్ ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ-త్రీ ఏపిఏ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య హెచ్చరించారు.ఈ సందర్బంగా విలేకరుల సమావేశంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ-త్రీ ఏపిఏ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్ట్-వన్ కు చాలా సుదీర్ఘమైన చరిత్ర ఉన్నది. 1975లో మొదటి ఓపెన్ కాస్టుగా భూమి పూజ గావించి 80వ దశకంలో బొగ్గును వెలికితీయడం ప్రారంభించింది. నాటి నుండి నేటి వరకు ఉత్పత్తిలో సింగరేణిలో ఎప్పుడూ మొదటి స్థానంలో నిలుస్తూ కంపెనీకి అనేక లాభాలు గడిస్తూ అక్షయపాత్రగా ఉన్న ఓపెన్ కాస్ట్ నేడు అరకొర కార్మికులతో సతమతమవుతున్నది. సుమారు 50 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా బొగ్గును కార్మికులే ఉత్పత్తి చేస్తూ రాష్ట్రానికి కరెంటు ఉత్పత్తి కి బొగ్గును అందించి పరోక్షంగా కరెంటు ఉత్పత్తికి తన వంతు కృషిని అందించింది. డ్రాగ్ లైన్ లాంటి పెద్ద యంత్రాలను ప్రథమంగా ఓ సి వన్ లోనే ప్రవేశపెట్టి ఉత్పత్తిని ఎన్నో రెట్లు వేగవంతం చేసి కంపెనీకి అనేక కోట్ల లాభాలు ఆర్జించి పెట్టిన ఓసిపి వన్ నేడు ప్రైవేటు కాంట్రాక్టర్ల చేతిలో బందీ అయిపోయింది. సంస్థ మనుగడని ధ్యేయంగా పెట్టుకొని ఇక్కడ పనిచేసే ఉద్యోగులు అంకితభావంతో క్రమశిక్షణకు మారుపేరుగా ఉత్పాదకత సాధిస్తూ సింగరేణికే తలమానికంగా నిలుస్తూ వచ్చారు .ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగులు పూర్తిస్థాయి శ్రమను బొగ్గు ఉత్పత్తికి తద్వారా రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహాయంగా శిక్షణ పొందిన సైనికుల వలె పనిచేస్తూ వచ్చారు. అనేక రికార్డులు, రివార్డులు తీసుకుంటూ పేరు ప్రఖ్యాతులు సాధించారు.ఈ సింగరేణి తల్లి మమ్ములను ఆదరించి అన్నం పెట్టిందనే విజ్ఞతతో క్రమశిక్షణకు మారుపేరుగా అంకిత భావంతో పనిచేస్తూ సంస్థను ముందుకు తీసుకు వెళ్తూ ప్రైవేటు కంపెనీల కంటే మెరుగ్గా పనిచేస్తూ తామెంటో అనేకమార్లు నిరూపించుకున్నారు. గతంలో ప్రైవేటు ఓబి కాంట్రాక్టర్ తన చేతగానితనం వల్ల కంపెనీ అప్పగించిన పనిని సక్రమంగా నిర్వర్తించక పారిపోతే అదే పనిని, ఇక్కడి కార్మికులు పూర్తి చేసి కంపెనీ గర్వపడేలా తమ యొక్క సేవలను అందించారు. రెండుసార్లు ఉత్పత్తిలో ఉత్పాదకతలో ఎన్విరాన్మెంటులో అతి తక్కువ ప్రమాదాలను నమోదు చేస్తూ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన ఘని సింగరేణి సంస్థలు ఒకే ఒక్క గని ఓసిపి-వన్ అని ఇంత మంచి రికార్డు ఉన్న ఈ గనిని అధికారుల సరైన ప్లానింగ్ లేకుండా, పర్యావరణ సరైన సమయంలో అనుమతులు తీసుకురావడంలో విఫలం చెంది నేటి పరిస్థితికి పూర్తి బాధ్యత మేనేజ్మెంట్ వహించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది.ఓబి కాంట్రాక్టు దక్కించుకున్న సుశి ఇన్రా కంపెనీ భూనిర్వాసితులకు స్థానికులకే 80% ఉద్యోగావకాశాలు ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది. లేనిపక్షంలో ఓబీ పనులను జరగనివ్వబోమని ఓబి కాంట్రాక్టర్ ను హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం చేస్తున్న ప్రైవేటీకరణకు జాతీయ సంఘాలు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది ఇంత ప్రైవేటీకరణ జరుగుతున్నప్పటికీ జాతీయ సంఘాల స్పందన లేకపోవడం హాస్యాస్పదం, ఈ సంఘాలు యాజమాన్యానికి అనుకూలంగా ఉన్నాయని కార్మికులు భావిస్తున్నారు.ఈ సమావేశంలో కేంద్ర సంయుక్త కార్యదర్శి దేవ శ్రీనివాస్, ఒసిపి-వన్ పిట్ సెక్రటరీ గిటుకు శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సైండ్ల సత్యనారాయణ, సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంతరావు, బ్రాంచ్ సెక్రటరీలు అల్లం తిరుపతి, గండి శ్రీనివాస్, ఒసిపి-టూ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వీరగోని సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో మూడు నెలల్లో అదనపు

తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 24: నాణ్యతా ప్రమాణాలతో మూడు నెలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో సుడా నిధులు రూ.1.30 కోట్లతో చేపట్టనున్న ఐదు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పాఠశాలలో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో మూడు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రెండు, మూడు వారాలకు ఒకసారి పనుల పురోగతిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ కాలనీలో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి నిబంధనల ప్రకారం కొత్త విద్యుత్ మీటర్లు అందించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కాలనీలో ఇళ్లలో నివసిస్తున్న వారికి ఇంటి పన్ను ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎవరూ అక్రమంగా విద్యుత్ వినియోగించ కూడదని, ప్రతి ఇంటికి సరైన విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయడంతో పాటు ఇంటి పన్ను ధృవీకరణ పత్రం కూడా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. కాలనీలో నివసించే ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం విద్యుత్ సేవలను వినియోగించుకునేలా చూడాలన్నారు. 2023లో మంజూరైన డబుల్ బెడ్రూం ఇళ్లకు సంబంధించి ఇంకా పెండింగ్లో ఉన్న సమస్యలను గుర్తించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అంశాలపై సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో గిరిజన కుటుంబాలకు న్యాయసేవలను చేరువ చేసిన డీఎల్ఎస్ఏ 60 రోజుల మెగా డ్రైవ్

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 24: న్యాయాన్ని పొందడం అంటే కేవలం కోర్టుల్లో కేసుల పరిష్కారానికే పరిమితం కాదు. రోజువారీ కూలీగా పనిచేసే కార్మికుడికి సామాజిక భద్రతా ప్రయోజనాలు అందడం ద్వారా న్యాయం అందుబాటులోకి రావచ్చు. దివ్యాంగుడికి చలనానికి తోడ్పడే పరికరం లభించడం కూడా న్యాయసేవల లక్ష్యంలో భాగమే. ఒక గ్రామంలోని కుటుంబానికి తమకు అర్హత ఉన్న సేవలను పొందేందుకు అవసరమైన అధికారిక ప్రక్రియలను అర్థం చేసుకోవడంలో సహాయం అందడం కూడా అంతే ముఖ్యమైనది. న్యాయసేవల పట్ల ఈ విస్తృత దృక్పథంతో, జాతీయ న్యాయసేవాధికార సంస్థ (ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) చేపట్టిన 60 రోజుల మెగా డ్రైవ్ అక్టోబర్ 23న ముగిసింది. బలహీన వర్గాలకు చెందిన ప్రజలను చేరుకోవడం, వారి అవసరాలను గుర్తించడం, జిల్లా యంత్రాంగం మరియు సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో వారికి చట్టపరమైన రక్షణలు, అర్హతలకు అనుగుణమైన ప్రయోజనాలు అందేలా సహకరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, డీఎల్ఎస్ఏ ఛైర్మన్ శ్రీ ఎం. నాగరాజు నాయకత్వంలో, డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస సమన్వయం, అమలు చర్యలతో పాటు డీఎల్ఎస్ఏ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ల సహకారంతో ఈ డ్రైవ్ నిర్వహించారు. సత్తుపల్లి మండలంలోని చెరుకుపల్లి గ్రామాన్ని ప్రత్యేక కార్యక్రమం కోసం ఎంపిక చేశారు. ఈ గ్రామంలో 424 గృహాలు ఉండగా, మొత్తం జనాభా 1,243 మంది. వీరిలో 1,063 మంది గిరిజనులు ఉన్నారు. పథకాలపై అవగాహన లేకపోవడం, అవసరమైన పత్రాలను సమకూర్చుకోవడంలో ఇబ్బందులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సంప్రదించాల్సిన పరిస్థితులు వంటి కారణాలతో ప్రజలకు ఎదురయ్యే అడ్డంకులను తొలగించేందుకు ఈ కార్యక్రమం కృషి చేసింది. ప్రత్యేక కార్మిక కార్డుల కార్యక్రమంలో 122 కార్మిక కార్డులు నమోదు చేయగా, వాటిలో తొమ్మిది కార్డులు లబ్ధిదారులకు జారీ అయ్యాయి. అదనంగా 37 ఆధార్ నమోదు, సవరణ సేవలను అందించేందుకు సహకరించారు. అర్హులైన లబ్ధిదారులకు నాలుగు మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు కాగా, రెండు వీల్చైర్లు కూడా మంజూరయ్యాయి. రోటరీ/లయన్స్ సంస్థ సహకారంతో ఒక జైపూర్ ఫుట్ (కృత్రిమ కాలు) అందించేందుకు సహకరించారు. ఈ కార్యక్రమాలన్నీ జిల్లా యంత్రాంగం, సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో చేపట్టారు. ఈ డ్రైవ్ నాల్సా రూపొందించిన గిరిజన హక్కుల పరిరక్షణ, అమలు పథకం, 2015, పేదరిక నిర్మూలన పథకాల సమర్థవంతమైన అమలు పథకం, 2015, అసంఘటిత రంగ కార్మికులకు న్యాయసేవల పథకం, 2015 లక్ష్యాలకు అనుగుణంగా సాగింది. ఈ పథకాలు అణగారిన వర్గాలకు న్యాయసేవలను చేరువ చేయడం, చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం, వర్తించే ప్రయోజనాలను పొందేందుకు అర్హులైన వారికి సహకరించడం వంటి లక్ష్యాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. గ్రామస్థాయిలో ప్రజలను చేరుకోవడం, వారి అవసరాలను గుర్తించడం, దరఖాస్తుల ప్రక్రియలో సహాయం చేయడం, సంబంధిత అధికారులతో సమన్వయం చేయడం కోసం 20 మంది పారా లీగల్ వాలంటీర్లను (పి ఎల్ వి ఎస్) నియమించారు. డీఎల్ఎస్ఏ సిబ్బందితో కలిసి వారు ప్రజలను సంబంధిత అధికారులకు అనుసంధానించడంలో కీలక పాత్ర పోషించారు. న్యాయసేవలు ఎక్కడ లభిస్తాయో లేదా దరఖాస్తు ప్రక్రియను ఎలా పూర్తి చేయాలో తెలియని ప్రజలకు ఈ క్షేత్రస్థాయి సహకారం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది. అక్టోబర్ 17న నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ సూరేపల్లి నందా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలను పంపిణీ చేశారు. అక్టోబర్ 23న డ్రైవ్ ముగిసే వరకు తదుపరి సమన్వయం, ప్రయోజనాల కల్పనకు సంబంధించిన సహాయక చర్యలు కొనసాగాయి. బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ సేవలు అందించడంలో డీఎల్ఎస్ఏ ఒక వారధిగా పనిచేస్తోందని ఈ కార్యక్రమం తెలియజేస్తోంది. న్యాయసేవల సిబ్బంది, జిల్లా యంత్రాంగం, ప్రభుత్వ శాఖలు, గ్రామస్థాయి వాలంటీర్లను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా నాల్సా పథకాల లక్ష్యాలను ఆచరణాత్మక సహాయంగా మార్చేందుకు డీఎల్ఎస్ఏ ఖమ్మం కృషి చేసింది. ఈ కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన సూత్రం ఒక్కటే: హక్కుల గురించి వివరించడం మాత్రమే కాకుండా, ప్రజలు ఆ హక్కులను వినియోగించుకునేలా సహకరించినప్పుడే న్యాయసేవల అసలు లక్ష్యం నెరవేరుతుంది. న్యాయసేవలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువైనప్పుడు, కాగితాలపై ఉన్న హక్కులకు, వాస్తవ జీవితంలో లభించే సహాయానికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించవచ్చు. 60 రోజుల డ్రైవ్ ముగిసినప్పటికీ, దాని విస్తృత సందేశం ప్రాధాన్యతను కోల్పోదు. బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొనే రోజువారీ సమస్యలను గుర్తించి, వారి హక్కులు ఆచరణలో అందుబాటులోకి వచ్చేలా సంస్థలు కృషి చేసినప్పుడే న్యాయానికి నిజమైన అర్థం చేకూరుతుంది.

ప్రశాంతంగా టీజిపిఎస్సీ పరీక్ష..

పరీక్షకు 100 మంది అభ్యర్థులకు గాను 62 మంది హాజరు , 38 మంది గైర్హాజరు

-కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ వెల్లడి

రామగిరి, అక్టోబర్ 24(ది క్రైమ్ న్యూస్):- తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అసిస్టెంట్ సైంటిస్టు ఆనలిస్టు రిక్రూట్ మెంట్ పరీక్ష. పోలీసు భారీ బందోబస్తు నడుమ శనివారం ప్రశాంతంగా ముగిసింది. రెండు సెషన్స్ లలో నిర్వహించిన పరీక్షకు 100 మంది అభ్యర్థులకు గాను 62 మంది హాజరైనారని, 38 మంది గైర్హాజరైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ తెలిపారు. ఇద్దరు అభ్యర్థులు నిర్ణీత సమయానికి రాకపోవడంతో పరీక్ష వ్రాసిందుకు పోలీసులు అనుమతించలేదు. పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి పరిశీలించారు. గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మంథని సిఐ బుద్ధి స్వామి, రామగిరి ఎస్ఐ టి. శ్రీనివాస్, మహిళా ఎస్ఐ స్రవంతి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ సైతం పరీక్షా కేంద్రాన్ని సందర్శించింది.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కందుల సంధ్యారాణి పోశం

రామగిరి, అక్టోబర్ 24(ది క్రైమ్ న్యూస్):- రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ముత్తె అరవింద్ కళ్యాణ్ గురువారం హనుమకొండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షురాలు మరియు పెరిక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పోశం బేగంపేట గ్రామానికి వెళ్లి మృతుడి తండ్రి, సాయి ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ ముత్తె కళ్యాణి చంద్రమౌళిని పరామర్శించారు. అనంతరం అరవింద్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంధ్యారాణి వెంట బేగంపేట ఉపసర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి, గోవిందుల ఆనంద్, బొడ్డు రవీందర్,బత్తుల రమేష్,దుశీడే రాజేందర్, అంకతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ సెక్రటరీ మృతికి నివాళులు

రామగిరి, అక్టోబర్ 24(ది క్రైమ్ న్యూస్):- రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు జైపాల్ పార్థివ దేహానికి శనివారం పలువురు నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడు మంథని మండలం సూరయ్యపల్లె పంచాయితీ సెక్రటరీ గా విధులు నిర్వహిస్తున్నారు. ముత్తారం మండలం ఓడేడు వాగు వద్ద ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మృతి చెందారు. మృతుడి స్వగ్రామమైన రత్నాపూర్ గ్రామంలో అంత్యక్రీయలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, రామగిరి ఎఎస్ఐ ఈదునూరి స్వామి, రత్నాపూర్ సెక్రటరీ గంగుల సంతోష్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, నాయకులు బొంగరాల రవి, వేగోళపు మల్లయ్య, కండె పోషం, బండారి సదానందం, ఎరుకల బాపురావు, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి ఓర్వలేక పనికిమాలిన ఏడుపులు.. రాజ్యాంగబద్ధంగా గెలిస్తే బురదజల్లుతారా?

రామగిరి ఫోరం ఎన్నికపై రాద్ధాంతం చేస్తున్న వారిపై ఇన్ఛార్జ్ సంతోష్ కుమార్ ఫైర్ ?

మెజారిటీ మద్దతుతో అధ్యక్షుడిగా చేతి సుధాకర్

ఫోరం వ్యవస్థను భ్రష్టుపట్టిస్తే ఊరుకునేది లేదు.. విమర్శకులపై సంతోష్ కుమార్ ఆగ్రహం

రామగిరి, అక్టోబర్ 24(ది క్రైమ్ న్యూస్):- తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం రామగిరి మండల అధ్యక్షుడిగా పన్నూర్ గ్రామానికి చెందిన చేతి సుధాకర్ ఎన్నికయ్యారు.మెజారిటీ సభ్యుల ఆమోదంతో, రాజ్యాంగబద్ధంగా ఈ ఎన్నిక పారదర్శకంగా జరిగిందని ఫోరం మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ సొప్పరి సంతోష్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ సొప్పరి సంతోష్ కుమార్ మాట్లాడు....చేతులెత్తే విధానంలో ఎన్నిక.. గత 20 రోజులుగా రామగిరి మండల కమిటీ ఏర్పాటుపై కసరత్తు చేశామని, అందులో భాగంగా శుక్రవారం (23వ తేదీన) రత్నాపూర్ రైతు వేదికలో సమావేశం నిర్వహించామని సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి 69 మంది వార్డు సభ్యులు హాజరై, తమ హాజరును లిఖితపూర్వకంగా నమోదు చేశారన్నారు. జిల్లాలోని మిగతా మండలాల తరహాలోనే రామగిరిలోనూ పారదర్శకంగా 'హ్యాండ్ రైజింగ్ (చేతులెత్తే)' పద్ధతిలో ఎన్నిక నిర్వహించామని పేర్కొన్నారు. అధ్యక్ష బరిలో ఒకటో వార్డు మెంబర్ చేతి సుధాకర్, అల్లి రమేష్ నిలవగా.. చేతి సుధాకర్కు 42 ఓట్లు, అల్లి రమేష్కు 27 ఓట్లు వచ్చాయన్నారు.అయితే, ఓటమిని జీర్ణించుకోలేని కొందరు ఈ ఎన్నిక రాజ్యాంగబద్ధంగా జరగలేదని తప్పుడు ఆరోపణలు చేస్తూ వ్యవస్థను భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఏదో నక్కవాత పెట్టుకున్నట్లు లేనిపోని రాద్ధాంతం చేయడం సరికాదని హితవు పలికారు. పార్టీలకు అతీతంగా పని చేస్తాం.. ఈ ఫోరంలో రాజకీయ పార్టీలకు.తావులేదని, వంద శాతం సభ్యుల ఐక్యతే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చేతి సుధాకర్ సైతం అన్ని పార్టీల వారిని కలుపుకుపోతూ,వార్డు సభ్యుల డిమాండ్ల సాధనకు ప్రభుత్వంతో పోరాడుతారని హామీ ఇచ్చారని గుర్తుచేశారు.రామగిరి మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన సభ్యులకు కమిటీలో సముచిత స్థానం కల్పించి,మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సంతోష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎల్లే రామ్మూర్తి, మాజీ ఎంపీపీ అరెల్లి దేవిక కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎరుకల బాపూరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒర్రె సదయ్య, మాదాసి శ్రీనివాస్, బండ సంపత్, ఆరెల్లి విజయ, రాము యాదవ్ మిగతా వాటితో సభ్యులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్

సిరాజ్ కెరీర్‌లో ఆల్‌టైమ్ బెస్ట్

ఐసీసీ ర్యాంకింగ్స్ విడుదల

టీమ్‌ఇండియా స్టార్ పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ టెస్టు ర్యాకింగ్స్?లో సత్తా చాటాడు. రీసెంట్?గా ఇంగ్లాండ్ పర్యటనలో అదిరే ప్రదర్శన చేసిన సిరాజ్?, ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం 674 రేటింగ్ పాయింట్స్?తో 15వ స్థానానికి దూసుకొచ్చాడు. కాగా, సిరాజ్? కెరీర్?లో అతడికి ఇదే అత్యుత్తమ ర్యాంకు కావడం విశేషం. ఇదే ఏడాది జనవరిలో సిరాజ్ ర్యాంకింగ్స్?లో 16వ స్థానం దక్కించుకున్నాడు. మరోవైపు, ఇంకో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. ఇంగ్లాండ్ టూర్?లో 14 వికెట్లు పడగొట్టిన ప్రసిద్ధ్ ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం ప్రసిద్ధ్ 368 రేటింగ్స్?లో 59వ ప్లేస్?లో ఉన్నాడు. ప్రసిద్ధ్?కు కూడా ఇదే కెరీర్? అత్యుతమ ర్యాంక్. కాగా, టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఎప్పటిలాగే తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 889 రేటింగ్స్?తో బుమ్రా టాప్?లోనే కొనసాగుతున్నాడు. కాగా, టాప్ 10లో భారత్ నుంచి బుమ్రా ఒక్కడే ఉన్నాడు.కాగా, సిరాజ్ ఇంగ్లాండ్ పర్యటనలో ఐదో టెస్టులో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఒత్తిడిగా ఉన్న మ్యాచ్?లో మొత్తం 9 వికెట్లు (4 తొలి ఇన్నింగ్స్?, 5 రెండో ఇన్నింగ్స్?) దక్కించుకొని ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఇక ఈ సిరీస్?లో ఓవరాల్?గా 23 వికెట్లు నేలకూల్చాడు. అంతేకాకుండా ఎలాంటి వర్క్? లోడ్ లేకుండా సిరాజ్? ఈ సిరీస్?లో అన్ని మ్యాచ్?లు ఆడాడు. ఇరుజట్లలో పూర్తి స్థాయిలో ఐదు మ్యాచ్?లు ఆడిన ఏకైక బౌలర్ సిరాజే కావడం విశేషం.ఇక బ్యాటింగ్? విభాగంలోకి యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 792 రేటింగ్ పాయింట్లతో జైస్వాల్ టాప్-5లోకి చేరుకున్నాడు. ప్రస్తుతం అతుడ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే రిషభ్ పంత్ (768 రేటింగ్స్) 8వ స్థానంలో, కెప్టెన్ శు భ్?మన్ గిల్ (725 రేటింగ్స్) 13వ ప్లేస్?సో కొనసాగుతున్నాడు. ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్ పదిలం చేసుకున్నాడు. 908 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.సీనియర్ ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా ఆల్?రౌండర్ల లిస్ట్?లో టాప్?లోనే కొనసాగుతున్నాడు. 405 రేటింగ్స్?తో జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్?లో జడేజా అద్భుతంగా రాణించాడు. బ్యాటింగ్?లో 516 పరుగులు బాదిన జడ్డూ, బౌలింగ్?లో 7 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ లిస్ట్?లో జడ్డూ తర్వాత మెహదీ హసన్ (305 రేటింగ్స్), బెన్ స్టోక్స్ (295 రేటింగ్స్), వియాన్ మల్డార్ (284 రేటింగ్స్), ప్యాట్ కమిన్స్ (270 రేటింగ్స్) వరుసగా ఉన్నారు.

భరత్ విజయంపై బుమ్రా ఆనందం

అంతగా అనుభవం లేని యువ జట్టుతో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా అద్భుతమైన ఫలితాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఐదు టెస్టుల సిరీస్ ను 2-2తో సమం చేసింది. తాజాగా ఈ విజయంపై భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆనందం వ్యక్తం చేశాడు. సుదీర్ఘమైన ఈ టెస్టు సిరీస్ ఎన్నో మధురానుభుతులను నింపిందని పేర్కొన్నాడు. చాలా కఠినమైన, పోటీతత్వంతో కూడిన ఈ సిరీస్ ద్వారా ఎంతో నేర్చుకున్నమాని సోషల్ మీడియా వేదిక ఇన్ స్టాగ్రామ్ లో పోస్టు చేశాడు. అనంతరం నెక్స్ ఏంటి..? అని సరదాగా అభిమానులను ప్రశ్నించాడు. చాలా మంది యువకులతో కూడిన టీమిండియాలో బుమ్రాతోపాటు కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాకు మాత్రమే అంతర్జాతీయ టెస్టుల్లో సుదీర్ఘ అనుభవం ఉండగా, మహ్మద్ సిరాజ్ కు కాస్త ఎక్స్ పిరియిన్స్ ఉంది. అయినప్పటికీ, కఠినమైన ఇంగ్లాండ్ గడ్డపై ఆ జట్టును సవాలు చేసి, దాదాపు ప్రతి టెస్టులో ఇండియానే డామినేట్ చేసింది. ఆఖరుకు సిరీస్ ను కూడా ఎవరూ ఊహించని విధంగా 2-2తో సమం చేసింది. ఈ సిరీస్ లో ముందే చెప్పినట్లుగా బుమ్రా కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడాడు. అయినప్పటికీ నాలుగో లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఓవరాల్ గా 14 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అందులో రెండు ఫైఫర్ లు ఉండటం విశేషం. తను ఆడని రెండు టెస్టుల్లోనే టీమిండియా గెలుపొందడం విశేషం. మరోవైపు ఈ టూర్ గురించి భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ కూడా ఎమోషనల్ గా పోస్టు పెట్టాడు. ఈ టూర్ లో తాను చాలా పొందానని, మరిచి పోలేదని సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. కఠినమైన పరిస్థితులకు నిలబడి, జట్టు ప్రదర్శించిన పోరాట పటిమను చూసి తను గర్వ పడుతున్నానని పేర్కొన్నాడు. దేశానికి ప్రాతినిథ్యం వహించడం ఎంతో గర్వపడే విషయమని పంత్ చెప్పుకొచ్చాడు. జట్టు కోసం ఆటగాళ్లంతా ప్రాణం పెట్టి ఆడుతారని గుర్తు చేశాడు. ఈ టూర్ లో తమకు అండగా నిలిచిన సపోర్టు స్టాఫ్ కు , అభిమానులకు థాంక్స్ చెప్పాడు. తమ జట్టు చాలా ఆకలితో ఉందని, ఐకమత్యంతో మరింత క్రికెట్ ను ముందుకు తీసుకుపోవడానికి సిద్దంగా ఉన్నామని పేర్కొంటూ, సిరీస్ కు సంబంధించి కొన్ని ఫొటోలను షేర్ చేశాడు. ఇక నాలుగో టెస్టు వరకు ఆడిన పంత్.. ఆ టెస్టులో పాదం గాయంతో దూరమయ్యాడు. అయినప్పటికీ ఆ టెస్టులో కీలక దశలో బ్యాటింగ్ చేసి, స్ఫూర్తి నింపాడు.

మహమ్మద్ సిరాజ్‌కు ఘనస్వాగతం

ఇంగ్లండ్ పర్యటనను ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు ఘనస్వాగతం లభించింది. బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్న సిరాజ్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. భారీ ఎత్తున విమానాశ్రయానికి చేరుకున్న అభిమానులు.. సిరాజ్ భాయ్ సిరాజ్ భాయ్ అని గట్టిగా అరుస్తూ వెల్‌కమ్ చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో సిరాజ్.. 185.3 ఓవర్లు వేసి 23 వికెట్లతో సత్తా చాటాడు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన ఆఖరి పోరులో మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో టీమిండియాను గెలిపించాడు.374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఆఖరి రోజు ఆటలో ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులే అవసరమవ్వగా.. సిరాజ్ సంచలన ప్రదర్శనతో జెమీ స్మిత్, జెమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్‌లను పెవిలియన్ చేర్చాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనతోనే ఐసీసీ ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ ర్యాంక్ అందుకున్నాడు. మహమ్మద్ సిరాజ్‌కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే యోచనలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఉంది. ఈ విషయాన్ని హెచ్‌సీఏ ప్రతినిధులు మీడియాకు తెలిపారు. 'మేం ఇంకా సిరాజ్‌తో మాట్లాడలేదు. కానీ మేం అతని కోసం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాం. అతను మరికొద్ది రోజులు హైదరాబాద్‌లోనే ఉండే అవకాశం ఉంది. ఇంగ్లండ్ పర్యటనలో దేశం తరఫున మెరుగైన ప్రదర్శన చేయడం మా అందరికీ గర్వకారణం'అని హెచ్‌సీఏ ప్రతనిధులు తెలిపారు.

టీమిండియాలో ఊహించని మార్పులు

జట్టు సారథ్య బాధ్యతలపై ఉత్కంట

ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ డ్రా అయిన తర్వాత టీమిండియా నెక్స్ట్ టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం భారత జట్టులో ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి? ఏయే ఆటగాళ్లకు అవకాశం లభిస్తుంది? సూర్యకుమార్ యాదవ్, బుమ్రా వంటి సీనియర్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉందనే వార్తలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఆసియా కప్ 2025 కోసం టీమిండియా సన్నద్ధమవుతోంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ నెలలో యూఏఈలో జరగనుంది. భారత్ గ్రూప్‌లో పాకిస్థాన్, యూఏఈ, ఒమాన్‌తో కలిసి ఉంది. ఈ టోర్నమెంట్ కోసం భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల హర్నియా సర్జరీ చేయించుకున్నాడు. అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆసియా కప్‌లో ఆడే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. అతనితో పాటు ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు కూడా విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. వీరిద్దరూ టీ20 వరల్డ్ కప్ కోసం సన్నద్ధం కావాల్సి ఉండటంతో, సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకోవచ్చు. సూర్యకుమార్ యాదవ్ గైర్హాజరీలో, జట్టు సారథ్య బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో యువ ఆటగాళ్లైన శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఆసియా కప్ జట్టులో తమ స్థానాలను పదిలం చేసుకునే అవకాశం ఉంది. స్థిరంగా రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్ కూడా జట్టులో చోటు దక్కించుకోవచ్చు. కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో యువ బ్యాట్స్‌మెన్లు సంజు శాంసన్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్, రింకూ సింగ్లకు కూడా చోటు లభించవచ్చు. ఆల్ రౌండర్ల విషయంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్లకు బాధ్యతలు అప్పగించవచ్చు. పేస్ బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ వంటి యువ పేసర్లు ఉండవచ్చు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అవకాశం ఉంది. వరుణ్ చక్రవర్తి టీ20ల్లో తిరిగి వచ్చిన తర్వాత అద్భుతంగా రాణించాడు.

ఆసియా కప్ కోసం భారత్ జట్టు: బ్యాట్స్‌మెన్లు: యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, శ్రేయాస్ అయ్యర్, తిలక్ వర్మ, రింకూ సింగ్.వికెట్ కీపర్లు: సంజు శాంసన్, ధ్రువ్ జురెల్. ఆల్ రౌండర్లు: హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్.బౌలర్లు: ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ సిరాజ్.

ఇప్పటికైనా సిరాజ్ ప్రతిభను గుర్తించాలి

ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే ఆడించాలి

భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్

ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయం సాధించడం వెనకాల హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో తొమ్మిది వికెట్లతో చెలరేగిన సిరాజ్.. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సైతం సొంతం చేసుకున్నాడు. ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేసినప్పటికీ, వారిని కాదని, కీలకదశలో వికెట్లు తీసి, ఒత్తిడిని తట్టుకుని నిలబడిన అతడికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సిరాజ్ బౌలింగ్ ను చూసి ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ లోని అన్ని మ్యాచ్ లు ఆడటంతోపాటు 185కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశాడని గుర్తు చేశారు. అలాగే 23 వికెట్లు సాధించి, సిరీస్ లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. అలాంటి సిరాజ్ పై భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇన్నాళ్లుగా సిరాజ్ కు రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఇప్పటికైనా అతడి ప్రతిభను గుర్తించాలని అశ్విన్ అభిప్రాయ పడ్డాడు. ఈ సిరీస్ లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని, కీలక దశలో వికెట్లు తీసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడని పేర్కొన్నాడు. అతను టెస్టుల్లో నెంబర్ వన్ బౌలర్ గా మారాడని ప్రశంసించాడు. అతని కమిట్మెంట్ అద్భుతమని, ఐదు టెస్టుల్లోనూ బౌలింగ్ చేసి, అత్యధిక వికెట్లు తీశాడని ప్రశంసించాడు. అయితే వయసు పై బడుతున్న కొద్దీ, అతడిని మెరుగ్గా యూజ్ చేసుకోవాలని, ముఖ్యమైన మ్యాచ్ ల విషయంలో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ తనకు కూడా వర్తింప జేయాలని సూచించాడు. ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే అతడిని ఆడించాలని పేర్కొన్నాడు. భారత పేస్ విభాగాన్నిమరింత బలోపేతం చేయాలని, స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా లేని సమయంలో సిరాజ్ ఒక్కడిపైనే టీమ్ ఆధారపడకుండా ప్రత్యామ్నాయాలు సిద్ధం చేయాలని అశ్విన్ సూచించాడు.

బెన్ స్టోక్స్‌పై సచిన్ టెండూల్కర్ ఆగ్రహం

ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌పై టీమిండియా దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్ -సచిన్ ట్రోఫీలో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్‌లో బెన్ స్టోక్స్ ప్రవర్తించిన తీరును తప్పుబట్టాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీకి చేరువైన టీమిండియా ఆల్‌రౌండర్స్ వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలను డ్రాకు అంగీకరించాలని బెన్ స్టోక్స్ ఒత్తిడి చేశాడు. దానికి అంగీకరించకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బెన్ స్టోక్స్ నోరు పారేసుకున్నాడు. హ్యారీ బ్రూక్, బెన్ డకెట్ బౌలింగ్‌లో సెంచరీ చేస్తారా? అని హేళనగా మాట్లాడాడు. సెంచరీలు అనంతరం భారత్ డ్రాకు అంగీకరించినా.. జడేజాకు షేక్ హ్యాండ్ ఇవ్వకుండా స్టోక్స్ అసహనం వ్యక్తం చేశాడు. క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన స్టోక్స్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ ఘటన గురించి మాట్లాడిన సచిన్.. బెన్ స్టోక్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ విషయంలో ముమ్మాటికి అతనిదే తప్పన్నాడు. 'వాషింగ్టన్ సుందర్, జడేజా సెంచరీలు సాధించారు. ఇందులో క్రీడా స్ఫూర్తికి విరద్ధంగా ప్రవర్తించడం ఏం ఉంది? ఈ ఇద్దరూ డ్రా కోసం గొప్ప పోరాటం చేశారు. ఇంగ్లండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అప్పటికీ సిరీస్ ఇంకా డిసైడ్ అవ్వలేదు. అలాంటి సమయంలో భారత ఆటగాళ్లు డ్రాకు ఎందుకు అంగీకరించాలి. ఇంగ్లండ్ ఆటగాళ్లకు వారు ఎందుకు విశ్రాంతి ఇవ్వాలి? హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ చేయాలనేది బెన్ స్టోక్స్ ఇష్టం. అది భారత్ సమస్య కాదు. నా వరకైతే జడేజా, సుందర్ చేసింది సరైనదే. వారు సెంచరీల కోసం కాకుండా డ్రా కోసం ఆడారు. ఆ పోరాటానికి ఫలితంగా శతకాలు దక్కాయి. వారు ఆరంభంలోనే ఔటై ఉంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిచేది కాదు. వారు బ్యాటింగ్‌కు వచ్చిన కొత్తలో హ్యారీ బ్రూక్ బౌలింగ్ చేయలేదు కదా..? ఇందుకు ఇంగ్లండ్ వద్ద సమాధానం ఉందా?ఈ విషయంలో భారత జట్టుకు 100 శాతం మద్దతు ఇస్తాను. అది గంభీర్, శుభ్‌మన్, జడేజా, వాషింగ్టన్ ఎవరైనా సరే.. వారికి నా మద్దతు ఉంటుంది. గత మ్యాచ్‌లో సుందర్ అద్భుతంగా ఆడాడు కదా? వేగంగా ఆడాల్సినప్పుడు ఆ బాధ్యతను పూర్తి చేశాడు.'అని సచిన్ ప్రశంసించాడు.

వేధింపులపై ఏఐ గురి

అన్నిరంగాల్లో తనదైన ముద్రవేస్తున్న కృత్రిమ మేధ.. మహిళలకూ అండగా నిలుస్తున్నది. కార్యాలయాల్లో వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తున్నది. సమస్యను గుర్తించడం, నిరోధించడంతోపాటు పరిష్కరించడంలోనూ సాయపడుతున్నది. ఏళ్లకేళ్లుగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. కార్యాలయాల్లో మహిళలపై వేధింపులు తగ్గడం లేదు. కౌన్సెలింగ్‌లు, శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ.. 'వేధింపులు' నిరంతర సమస్యగా కొనసాగుతున్నాయి. అయితే, ఈ విషయంలో బాధితుల్లో చాలామంది మౌనంగానే ఉండిపోతున్నారు. పరువు పోతుందనీ, కెరీర్ ఇబ్బందిలో పడుతుందని ఫిర్యాదులు చేయడానికి భయపడుతున్నారు. ధైర్యంగా ఫిర్యాదు చేసినా.. న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉండటం లేదు. ఈ సమస్యకు.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మంచి పరిష్కారం చూపుతుందని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. ఈ విషయంలో నెమ్మదిగా, పక్షపాతంగా సాగే మానవ జోక్యంపై ఆధారపడటానికి బదులుగా.. 'ఏఐ'తో తక్షణ న్యాయం పొందొచ్చని అంటున్నారు. ఇప్పటికే ఉమ్‌వెల్ట్.ఏఐ రూపొందించిన ఏఐ ఆధారిత 'చీఫ్ లైజనింగ్ ఆఫీసర్' నిక్కీ.. కార్యాలయాల్లో వేధింపులపై నివేదికలు రూపొందిస్తున్నది. ఉద్యోగుల మనోభావాలను విశ్లేషించడంతోపాటు మహిళల అభిప్రాయాలనూ సేకరిస్తుంది. ఈ మెయిల్స్ చెక్ చేయడం, చాట్ సెషన్లను స్కాన్ చేయడం ద్వారా.. ఎవరైనా వేధింపులకు గురవుతున్నారా అని గుర్తిస్తుంది. వేధింపుల కేసుల్లోని అతిపెద్ద సమస్యలు.. రిపోర్టింగ్, పక్షపాతం. చాలాచోట్ల ఉన్నతోద్యోగులు తనవాళ్లకు అండగా నిలుస్తుంటారు. కానీ, ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్.. ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారిస్తుంది. లింగం, విభాగం, సీనియారిటీ లాంటి గుర్తింపులను తొలగిస్తుంది. కేసులను వాస్తవాల ఆధారంగా సమీక్షిస్తుంది. తద్వారా బాధితులకు న్యాయం జరుగుతుంది. ప్రతీకార భయంతో వేధింపులపై ఫిర్యాదు చేయడానికి చాలామంది ముందుకు రావడంలేదు. అయితే, ఏఐ ఆధారిత వర్చువల్ అసిస్టెంట్లు.. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతాయి. బాధితులకు కావాల్సిన చట్టపరమైన సలహాలను అందిస్తాయి. వారి మానసిక స్థితి మెరుగుపడేందుకు కావాల్సిన కౌన్సెలింగ్ కూడా ఇప్పిస్తాయి. మరికొన్ని ఆధునిక ఏఐ వ్యవస్థలు.. ఉద్యోగుల్లో అనుచిత ప్రవర్తననూ గుర్తిస్తున్నాయి. ఇబ్బందికరంగా ప్రవర్తించేవారిపై ఓ కన్నేసి ఉంచుతున్నాయి. అలాంటివారిపై ఫిర్యాదులు అందితే.. తక్షణమే తగిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నాయి.



ఇంటర్వెల్ వాకింగ్

జపాన్‌వాసులు ఏది చేసినా పద్ధతిగానే ఉంటుంది. టెక్నాలజీ, ఆహారం, క్రమశిక్షణ.. ఇలా ఏ విషయం తీసుకున్నా ప్రత్యేకంగానే నిలుస్తుంది. ఇప్పుడు వాకింగ్‌లోనూ.. మరో కింగ్‌లాంటి పద్ధతిని తీసుకొచ్చారు. అదే.. ఇంటర్వెల్ వాకింగ్. మామూలు నడకతో పోలిస్తే.. ఈ ఇంటర్వెల్ వాకింగ్ ద్వారా మరిన్ని అదనపు ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. వేగాన్ని మార్చుకుంటూ నడక సాగించడమే ఇంటర్వెల్ వాకింగ్ పద్ధతి. మొదటగా వాచ్ లేదా ఫోన్‌లో మూడు నిమిషాల వ్యవధితో టైమర్‌ను సెట్ చేసుకోవాలి. నడకను ప్రారంభించి.. మొదటి మూడు నిమిషాలపాటు నెమ్మదిగా కొనసాగించాలి. ఆ తర్వాతి మూడు నిమిషాలు వేగంగా నడవాలి. మళ్లీ మూడు నిమిషాలు వేగాన్ని తగ్గించాలి. ఇలా 30 నిమిషాల పాటు వేగాన్ని తగ్గిస్తూ. పెంచుతూ నడక సాగించాలి. అనేక ప్రయోజనాలు.. ఇప్పటివరకు రోజుకు 10వేల అడుగులు వేయడమే నడకలో ఉత్తమమైన వ్యాయామంగా గుర్తింపు పొందింది. అయితే, ఎన్ని అడుగులు వేయాలన్న విషయాన్ని పక్కన పెడితే.. జపాన్‌వాసులు ఫాలో అవుతున్న ఇంటర్వెల్ వాకింగ్‌తో అనేక ప్రయోజనాలు ఉన్నట్లు పలు అధ్యయనాల్లో తేలింది. మూడు నెలలపాటు వారానికి మూడుసార్లు.. 30 నిమిషాల ఇంటర్వెల్ వాకింగ్ చేసిన వారిలో రక్తపోటు, కొలెస్ట్రాల్ తగ్గినట్లు గుర్తించారు. వారి కాళ్లలో బలం పెరిగిందనీ, మామూలు వాకింగ్ చేసేవారితో పోలిస్తే వీరిలో ఏరోబిక్ సామర్థ్యం పెరిగినట్లు తేల్చారు. అంతేకాకుండా.. ఇంటర్వెల్ వాకింగ్‌లో ఎక్కువ కేలరీలు ఖర్చయ్యే అవకాశం ఉంది. వేగంగా నడిచే సమయంలో హృదయ స్పందన రేటు పెరుగుతుంది. దాంతో గుండె ఆరోగ్యానికి భరోసా దక్కుతుంది.

ఇవి తీసుకోండి... గ్రద్ద లాంటి కంటి చూపు మీ సొంతమవుతుంది!

కంటిచూపు మెరుగుపడటానికి, కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా కొన్ని విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యానికి అవసరం. కంటి చూపు మెరుగుపడటానికి పోషకాహారం తీసుకోవాలి. విటమిన్ ఎ అధికంగా ఉండేవి: కంటి ఆరోగ్యానికి విటమిన్ ఎ అత్యంత ముఖ్యమైనది. ఇది రాత్రి దృష్టిని మెరుగుపరచడంతోపాటు కళ్లు పొడిబారడాన్ని నివారిస్తుంది. క్యారెట్లు: బీటా-కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. చిలగడదుంపలు: క్యారెట్ల మాదిరిగానే వీటిలో కూడా బీటా-కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఆకుకూరలు: పాలకూర, కాలే, తోటకూర, బచ్చలికూర వంటి ముదురు ఆకుపచ్చ కూరగాయలు తీసుకోవాలి. విటమిన్ ఏ కు మంచి వనరైన గుమ్మడికాయను కూడా తీసుకుంటుండాలి. గుడ్డు పచ్చ సొన, మామిడి, బొప్పాయిల్లో కూడా బీటా కెరోటిన్ ఉంటుంది. ల్యూటిన్, జియాక్సంతిన్: ఈ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు కంటి రెటీనాలోని మక్యులా లో ఉంటాయి. ఇవి హానికరమైన నీలి కాంతిని ఫిల్టర్ చేసి, వయస్సు సంబంధిత మక్యులర్ డీజెనరేషన్, కంటిశుక్లం నుండి కంటిని రక్షిస్తాయి. ఆకుకూరలు: పాలకూర, కాలే, బచ్చలికూర తీసుకోవాలి. విటమిన్ సి : ఇది ఒక యాంటీఆక్సిడెంట్, ఇది కంటి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది, కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. సిట్రస్ పండ్లు: నారింజ, నిమ్మ, బత్తాయి, ద్రాక్షపండ్లు తీసుకోవాలి. అలాగే ఉసిరికాయ, స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీలు తరుచుగా తీసుకోవాలి. విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది కంటి కణాలను ఆక్సీకరణ నష్టం నుండి రక్షించి, కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నట్స్, బాదం, వాల్‌నట్‌లు, వేరుశెనగ, పొద్దుతిరుగుడు విత్తనాలు, అవిసె గింజలు తినాలి.

మునక్కాయల ఆరోగ్య అద్భుతాలు చూస్తే వదిలిపెట్టరు!

మన ప్రకృతిలో ఆరోగ్యానికి దోహదం చేసే ఎన్నో కూరగాయలు ఉన్నాయి. కూరగాయలలో మునక్కాయలు ఒకటి . మునక్కాయల తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మునక్కాయలలో ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి. మునక్కాయల లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, ఫాస్పరస్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి కావలసిన శక్తిని ఇవ్వడంతోపాటు మనం ఆరోగ్యంగా ఉండడానికి దోహదం చేస్తాయి. పాల ప్యాకెట్లపై పవన్ హరిహర వీరమల్లు ప్రచారం..! విజయ మిల్క్ క్లారిటీ..! నాలుగు రోజులు భారీ వర్షాలు – ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక..!! 'వలపు వల'తో రూ.102 కోట్లు స్వాహా.. 80 వేల ఫోటోలు, వీడియోలు..సన్యాసులే టార్గెట్..! డయాబెటిస్, హై బీపీ కంట్రోల్ చేయటానికి మునక్కాయలు మునక్కాయ లతో డయాబెటిస్ కు చెక్ పెట్టవచ్చు. మునక్కాయల లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేయడానికి దోహదం చేస్తాయి. మునక్కాయ లతో హైబీపీని కంట్రోల్ చేసుకోవచ్చు. ఇందులో ఉండే పొటాషియం అధిక రక్తపోటును నివారించడానికి దోహదం చేస్తుంది. మునక్కాయల లో ఉండే క్యాల్షియం, ఫాస్ఫరస్ వల్ల ఎముకలకు బలం చేకూరుతుంది. మునక్కాయల లో ఉండే ఫైబర్ కారణంగా జీర్ణక్రియకు దోహదం చేస్తుంది.గుండె జబ్బులు, చర్మ ఆరోగ్యానికి రక్షణ మునక్కాయలు మునక్కాయలు మన శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు కావలసిన శక్తిని అందిస్తాయి. మునక్కాయలు తినడం వల్ల ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత వ్యాధులను నివారించడానికి దోహదం చేస్తాయి. మునక్కాయలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. మునక్కాయలు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మం యంగ్ గా ఉండేలా చేస్తాయి. మునక్కాయలతో కాలేయ, పేగుల ఆరోగ్యం మునక్కాయలు కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి దోహదం చేస్తాయి. అలసటను తగ్గించి శరీరానికి కావలసిన శక్తిని ఇస్తాయి. మునక్కాయలు పేగుల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. వాపులు, ఇన్ఫెక్షన్లు, గాయాలు వంటి వాటిని తగ్గించడానికి దోహదం చేస్తాయి. మంచి కంటి చూపును అందిస్తాయి. అంతేకాదు మునక్కాయలు తరచూ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల పురుషులలో లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. 650 మందికి మర్చిపోలేని సాయం చేసిన స్టార్ హీరో..! రోజా కోసం రంగంలోకి శ్యామల.. పవన్ కళ్యాణ్ కు సంచలన డిమాండ్! 'నిధి' పాప బంగారం.. ఒక్క రోజులోనే 15కి పైగా ఇంటర్వ్యూలు ! %యూశ్రీంశీ =ముఃు% అతిగా నిద్రిస్తున్నారా? అయితే ఈ రోగాలకు వెల్కమ్ చెప్పినట్టే మునక్కాయలు ఇలా తింటే మంచిది మునక్కాయలు తినటంతో శారీరక అనారోగం గణనీయంగా తగ్గుతుంది .. ఇన్ని గొప్ప లక్షణాలు ఉన్న మునక్కాయలను అతిగా తినకుండా, అప్పుడప్పుడు ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది. ఇన్ని అద్భుత పోషకాల ములక్కాయలను వివిధ రకాల కూరగాలతో కూడా కలిపి వండుకోవచ్చు.

మార్కెట్

యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో కొత్త సపోర్ట్ చాట్ ఫీచర్‌ను తీసుకురానున్న వాట్సాప్..!

ఐఓఎస్ యూజర్లకు వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. స్పెషల్ సపోర్ట్ చాట్ ద్వారా ఏఐ యూజర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నది. ఈ కొత్త ఫీచర్ వాట్సాప్ యాప్ తాజా వెర్షన్‌లోకి రాగా.. రాబోయే వారాల్లో మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఈ సపోర్ట్ చాట్ కోసం మొదట వాట్సాప్ సెట్టింగ్‌లోకి వెళ్లాలి. అందులో హెల్ప్ బటన్‌పై క్లిక్ చేయాలి. అందులో హెల్ప్‌సెంటర్ బటన్‌పై క్లిక్ చేస్తే కాంటాక్ట్ అస్ పై క్లిక్ చేసి యాక్సెస్ చేయొచ్చు. దాంతో యూజర్లు అధికారిక వాట్సాప్ సపోర్ట్ ఖాతా అని సూచించే మెటా వేరిఫైడ్ బ్లూ టిక్‌తో కొత్త చాట్ విండో ఓపెన్ అవుతుంది.



వేగంగా విస్తరిస్తున్న భారత ఈవీ కార్ల మార్కెట్..

2028 నాటికి 7శాతం దాటనున్న వాటా..! భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా విస్తరిస్తున్నది. సరఫరా గొలుసులోని, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌కు సంబంధించిన సమస్యలు సకాలంలో పరిష్కరించగలిగితే 2028 ఆర్థిక సంవత్సరానికి భారత్‌లో ఎలక్ట్రిక్ కార్ల వాటా 7శాతాన్ని దాటుతుందని ఓ నివేదిక పేర్కొంది. అమెరికన్ ఈవీ కంపెనీ టెస్లా భారత్లోకి ప్రవేశించినట్లు అధికారికంగా ప్రకటించిన కేర్ ఏజ్ అడ్వైజరీ ఈ నివేదికను విడుదల చేసింది. గత కొద్దిరోజులుగా భారత్‌లోని ఎలక్ట్రికల్ కార్ల అమ్మకాల్లో విపరీతంగా పెరుగుతున్నది. నివేదిక ప్రకారం.. 2021 ఆర్థిక సంవత్సరంలో 5వేల యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. ఈ సంఖ్య 2025 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ సంఖ్య 1.07లక్షలు దాటింది. అయితే, ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలకే ఇప్పటికీ ఈవీ మార్కెట్‌లో పెద్ద వాటా ఉన్నది. పరిశ్రమకు లభిస్తున్న మద్దు కారణంగా ఫోర్ వీలర్స్ విభాగం సైతం వేగంగా అభివృద్ధి చెందుతోంది. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ సమస్యలు పరిష్కరించగలిగితే భారత్‌లో ఈవీ అమ్మకాలు 2028 ఆర్థిక సంవత్సరానికి 7శాతం దాటే అవకాశం ఉంటుందని కేర్ఏజ్ సీనియర్ డైరెక్టర్ తన్వీ షా పేర్కొన్నారు. కొత్త మోడల్స్, చార్జింగ్ మౌలిక సదుపాయాల పెరుగుదల, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద బ్యాటరీ స్థానికీకరణ కారణంగా భారత్‌లో ఈవీ రంగానికి గొప్ప అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఫేమ్-3, అధునాతన బ్యాటరీల కోసం పీఎల్ఐ పథకం, బ్యాటరీ ముఖ్యమైన ఖనిజాలపై కస్టమ్ సుంకం మినహాయింపు వంటి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా సరఫరాలో గొలుసు బలోపేతమయ్యేందుకు, ఖర్చులు తగ్గించేందు సహాయపడనున్నాయి. ఈవీలు ఎదుర్కొంటున్న పెద్ద సవాల్ పబ్లిక్ చార్జింగ్ మౌలిక సదుపాయాలు లేకపోవడం. ప్రస్తుతం చార్జింగ్ మౌలిక సదుపాయాలు పెరుగుతున్నాయి. 2022 నాటికి భారత్‌లో 5,151 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఉండగా.. 2025 ప్రారంభానికి ఈ సంఖ్య 26వేలు దాటింది. ఈ వృద్ధి రేటు ఏటా 72 శాతానికి పైగా ఉంది. మహారాష్ట్ర, ఢిల్లీ, తమిళనాడు, గుజరాత్ వంటి రాష్ట్రాలు ప్రోత్సాహకాలు (భూమి, సబ్సిడీ) ఇస్తున్నాయి. అలాగే, మున్సిపల్ కార్పొరేషన్లు ఇప్పుడు నివాస, వాణిజ్య ప్రాజెక్టుల్లోననూ ఈవీ పార్కింగ్స్‌ను తప్పనిసరి చేస్తున్నాయి. దాంతో వాహనదారుల ఆందోళనలు కొంత వరకు తగ్గుతున్నాయి. ప్రైవేట్ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లు (%జూాం%) సైతం తమ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నారు. ప్రభుత్వాలు, పలు సంస్థల భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నారు. అదే సమయంలో బీఈఈ, నీతి ఆయోగ్ వంటి జాతీయ సంస్థలు ఛార్జర్ స్టాండర్డైజేషన్, ఇంటర్‌ఆపరేబిలిటీపై పనిచేస్తున్నాయి. తద్వారా ఛార్జింగ్ ఎక్స్‌పీరియన్స్ సులభం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌లో ఈవీ బ్యాటరీలకు అవసరమైన 16 ఖనిజాలపై ప్రైమరీ కస్టమ్ సుంకాన్ని తొలగించింది. దాంతో ఖర్చులు మరింత తగ్గనున్నాయి. దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యం పెరుగనున్నది. నివేదిక ప్రకారం.. 2022 ఆర్థిక సంవత్సరంలో భారత్ 100 శాతం లిథియం అయాన్ సెల్ దిగుమతులపై ఆధారపడి ఉండగా.. 20227 నాటికి ఇది 20శాతానికి పడిపోయే అవకాశం ఉంది. ఎందుకంటే దేశంలో బ్యాటరీ తయారీలో పెద్ద పెట్టుబడులు పెడుతున్నారు. ప్రభుత్వ విధానాలు, సాంకేతిక పురోగతి, టెస్లా వంటి టాప్ కంపెనీల ప్రవేశంతో భారతదేశ ఈవీ మార్కెట్ వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయి.

క్రెడిట్ కార్డులపైనే ఆధారం..

దేశంలో అల్పాదాయ వర్గాల అవసరాలకు క్రెడిట్ కార్డులే దిక్కవుతున్నాయి. నెలకు రూ.50 వేల కంటే తక్కువ సంపాదిస్తున్న ఉద్యోగుల్లో దాదాపు 93 శాతం మంది క్రెడిట్ కార్డులపై ఎక్కువగా ఆధారపడుతున్నట్టు తమ అధ్యయనంలో తేలిందని గ్లోబల్ ఫుల్-స్టక్ డాటా సైన్స్, ఏఐ ఆధారిత సంస్థ థింక్360.ఏఐ మంగళవారం తెలియజేసింది. గడిచిన ఏడాదికిపైగా కాలంలో 20 వేలకుపైగా ఉద్యోగులు, స్వయం ఉపాధితో జీవనం సాగిస్తున్న వ్యక్తుల జీవన శైలి, ఆర్థిక అవసరాలు, అభిప్రాయాల ఆధారంగా ఈ అధ్యయనం రూపొందించినట్టు పేర్కొన్నది. ఈ సందర్భంగా స్వయం ఉపాధితో జీవిస్తున్న 85 శాతం మంది క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నట్టు చెప్పారు.

ఐపీఎస్,ఐఎఎస్‌లు పాసవ్వొచ్చు..

కానీ అమ్మాయిలు సినిమాలకు రావడం కష్టం

సినిమా ఇంద్రస్ట్రీలోకి అమ్మాయిలు రావడంపై ఆసక్తికర విషయాలను పంచుకుంటి నటి ధన్య బాలకృష్ణన్. ఆమె కీలక పాత్రలో వస్తున్న తాజా చిత్రం బాపు ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ.. అనేది ఉపశీర్షిక. సీనియర్ నటులు బ్రహ్మాజీ, ఆమని, బలగం సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ సినిమాకు దయా దర్శకత్వం వహిస్తుండగా.. అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో ధన్య మాట్లాడుతూ.. బాపు అనే సినిమా నా కెరియర్‌లో నేను ఎప్పుడూ నా లైఫ్‌లో మర్చిపోని ఒక ప్రాజెక్ట్ ఇది. ఎందు కంటే ఎందుకంటే ఫస్ట్ టైం నా బాపు నాకు ఫోన్ చేసి చాలా గర్వంగా ఉందని చెప్పాడు ఈ సినిమా చేసినందుకు. సిటీ అనేది ఒక శరీరం అయితే పల్లెటూరు అనేది దాని ఆత్మ. అందుకు పల్లెటూరు మీద వచ్చే సినిమాలలో ఒక ఆత్మ దాగి ఉంటుంది. అందుకే మా నాన్న చెబుతుండేవాడు. ఎప్పటికి ఒక పల్లెటూరు కథ చేయమని.. ఇన్ని రోజులకు ఆ కల నేరవేరింది. ముందుగా నేను నటి అవుదాం అనుకుంటున్నాను అని చెప్పినప్పుడు మా నాన్న ఒకే చెప్పినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సినిమా ఇండస్ట్రీలోకి అమ్మాయిలను పంపించడం అనేది చాలా పెద్ద విషయం. ఇండియాలో అయితే చెప్పాల్సిన పనిలేదు. మేము పాస్ అవ్వొచ్చు కానీ.. అమ్మ నాన్నల్ని ఒప్పించడం వాళ్ళ చుట్టాలు ఉన్న వాళ్ళని ఒప్పించడం అనేది చాలాకష్టం. అలాంటి పరిస్థితుల్లో నాన్న నన్ను నమ్మాడు. నేను ఇంద్రస్ట్రీకి వెళ్లిన అనంతరం కూడా ఎప్పుడు అక్కడ ఎలా ఉంది పరిస్థితి అని అడుగలేదు. అలాంటి ఫ్యామిలీకి అలాంటి నాన్నకి పుట్టినందుకు నేను చాలా గర్వపడుతున్నాను అంటూ ధన్య చెప్పుకోచ్చింది.

రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్న మణిశర్మ

ఐ అండ్ బ్లడ్ బ్యాంక్‌ను అభిమానుల దానంతోనే ఈ బృహుత్ కార్యాన్ని నిర్వహిస్తున్నానని చిరంజీవి చెబుతుంటారు. విశేషం ఏమంటే... సాధారణ ప్రజలు, చిరంజీవి అభిమానులే కాదు... సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు రక్తదానం చేస్తుంటారు. కొంతమంది తమ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేసిన సంఘటనలూ ఉన్నాయి. తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి. ఈ సందర్భంగా మణిశర్మ మాట్లాడుతూ "ఎప్పటి నుంచో రక్త దానం చేయాలని అనుకుంటున్నాను. నేను నా సంగీతాన్ని చిరంజీవిగారి సినిమాలకు అందించటం ద్వారా అభిమానాన్ని చాటుకున్నాను. ఇప్పుడు రక్తదానం చేయటం అనేది సంతోషంగా ఉంది. ఇది నా వంతు కర్తవ్యంగా భావిస్తున్నాను. లక్షలాది మంది ఇందులో భాగమయ్యారు. అందులో నేను ఒక బొట్టులాగా భావిస్తున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమంలో అందరూ భాగం కావాలి" అన్నారు.

మోనాలిసా విషయంలో ఆ ఇద్దరి మధ్య గొడవ

చిత్ర నిర్మాణంలో అడ్డంకులు తప్పవా..?

రాత్రికి రాత్రే వైరల్‌గా మారింది మోనాలిసా. తన తేనె కళ్లు, అందం, చిరునవ్వుతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. దీంతో తన పూసల బిజినెస్ వదిలేసి తన గ్రామంకి వెళ్లిపోయింది. ఇదిలావుంటే మోనాలిసా పరిస్థితి తెలుసుకున్న బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా ఆమె చిత్రాలు చూసి హీరోయిన్‌గా అవకాశం ఇస్తానని తెలిపాడు. ఇప్పటికే మణిపూర్ నేపథ్యంలో రాబోతున్న ఒక మూవీకి సంతకం కూడా చేసింది మోనాలిసా. ఈ సినిమా కోసమే ప్రస్తుతం యాక్టింగ్ పై ట్రెయినింగ్ కూడా తీసుకుంటుంది మోనాలిసా. మరోవైపు మోనాలిసాకి సంబంధించిన అన్ని పనులను దగ్గరుండి చూసుకుంటున్నాడు దర్శకుడు సనోజ్ మిశ్రా. అయితే సనోజ్ మిశ్రా .. మోనాలిసాతో క్లోజ్‌గా ఉండటంపై బాలీవుడ్ నిర్మాత జితేంద్ర నారాయణ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సనోజ్ మిశ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సనోజ్ మోనాలిసాను పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారని, ఆమెను ట్రాప్ చేస్తున్నారని, తప్పుదారి పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. తాజాగా ఈ వ్యాఖ్యలపై సనోజ్ మిశ్రా స్పందించారు. మోనాలిసా నా కూతురు లాంటిదని తెలిపాడు. ఆమె నా కూతురు వయసు ఉంటుంది. నేను ఆమెను వేధించట్లేదు. ఆమె ఇష్టపూర్వకంగానే సినిమాలో నటిస్తుంది. మోనాలిసా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆమెను నేనే యాక్టింగ్ నేర్పిస్తున్నాను. ఇది తప్పుదోవ పట్టించడం కాదు. తనకి యాక్టింగ్ వచ్చింది అన్నప్పుడు సినిమా స్టార్ట్ చేస్తానని తెలిపాడు. మరో వైపు జితేంద్ర నారాయణ్‌పై కూడా విమర్శలు కూడా గుప్పించాడు. తన అబద్ధాలతో మొత్తం దేశాన్నే ట్రాప్ లోకి లాగుతున్నాడని మండిపడ్డారు. ఇక వీరిద్దరి గొడవతో ప్రాజెక్ట్ ఆగిపోతుందేమోనని భయపడుతుంది మోనాలిసా.

రాజమౌళికి లవ్ ట్రాక్..

అది నిజమేనా.. ఏఐ సృష్టా..?

టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళి సినిమాల్ని డైరెక్ట్ చేయడమే కాదు.. ఆయన తీసే సినిమాల్లో అప్పుడప్పుడు ఏదో ఒక మూలన అతిథి పాత్రలో మెరుస్తుంటారు. సై', 'మజ్ను', 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల్లో ఆయన కనిపించిన సంగతి తెలిసిందే. సినిమాల్లోనూ కాదు గతంలో ఓ సీరియల్‌లోనూ ఆయన నటించారు. దీనికి సంబంధించిన రేర్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అందులో ఆయనకో లవ్ ట్రాక్ ఉంది. అది ఎవరితో అనుకుంటున్నారా? ఇప్పటి పాపులర్, హాట్ యాంకర్ రష్మీ గౌతమ్‌తో. వీరిద్దరికీ లవ్ స్టోరీ ఏంటి అనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ చదివేయండి.. ఇప్పుడు స్టార్ యాంకర్‌గా, నటిగా కొనసాగుతున్న రష్మీ కెరీర్ బిగినింగ్‌లో టీవీ సీరియల్స్ కోసం వర్క్ చేసింది. ఆమె ప్రధాన పాత్ర పోషించిన సీరియల్ 'యువ'. అప్పట్లో ట్రెండ్ సృష్టించిన ఈ సీరియల్‌లో రాజమౌళి గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఇందులో రాజమౌళి రష్మీపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. 'ఐ లవ్ యూ' అంటూ ఆమె తన మనసులోని మాట చెబుతుంది. అందులో రష్మి రేడియో జాకీగా పని చేస్తుంది. రాజమౌళి రేడియో వ్యూవర్‌గా రోజు గంటలపాటు మాట్లాడటంతో లవ్ పుట్టికొస్తుంది. అది ఎంత వరకూ వెళ్లింది అనేది ట్రాక్. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు వండర్‌గా ఫీల్ అవుతున్నారు. వీరిద్దరూ ఎప్పుడు నటించారు? ఇదెప్పుడు జరిగిందంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరికొందరేమో ఇది నిజం కాదని.. ఏఐ జనరేటెడ్ వీడియో అని కామెంట్స్ చేస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన రాజమౌళి 'శాంతి నివాసం' అనే సీరియల్‌తో దర్శకుడిగా మారారు. తదుపరి ఆయన స్టూడెంట్ నం. 1'తో వెండితెరకు దర్శకుడిగా పరిచయమయ్యారు. అక్కడి నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ జక్కన్న సాధించిన ఘనత అందరికీ తెలిసిందే! ప్రస్తుతం ఆయన మహేశ్‌బాబు ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నారు.

ప్రభాస్ స్పీరిట్ ప్రాజెక్టులో డైరెక్టర్ వంగా కండీషన్స్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'. దాదాపు రూ. 300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా కోసం దర్శకుడు సందీప్ వంగా నటినటులందరికి కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రాజమౌళి ఎస్ఎస్ఎంబీ ప్రాజెక్ట్ కోసం చిత్రబృందానికి కండిషన్స్ పెట్టిన విషయం తెలిసిందే. రాజమౌళి సినిమా కంప్లీట్ అయ్యేంతవరకు మూవీకి సంబంధించిన ఎటువంటి అప్‌డేట్‌లను బయటపెట్టడానికి వీల్లేదంటూ బాండ్ కూడా రాయించుకున్నాడు రాజమౌళి. అయితే ఇదే పనిని ఇప్పుడు సందీప్ కూడా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్‌తో తెరకెక్కించబోతున్న సినిమాకి సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే సినిమాలో నటించే నటినటులతో పాటు హీరో హీరోయిన్లకి కూడా ఎటువంటి అప్‌డేట్స్ బయటపెట్టవద్దని బాండ్ రాసుకోబోతున్నట్లు తెలుస్తుంది.

గ్లామర్ పెంచేసిన వర్షబొల్లమ్మ

చైల్డ్ ఆర్టిస్ట్ గా వెండి తెరకు పరిచయమైంది అందాల భామ వర్ష బొల్లమ్మ. ఆతర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. విజయ్ సేతుపతి హీరోగా నటించిన 96సినిమాలో స్టూడెంట్ గా కనిపించింది. అలాగే దళపతి విజయ్ నటించిన విజిల్ లోనూ ఆకట్టుకుంది. దళపతి విజయ్ విజిల్ సినిమాలో ఫుట్ బాల్ ప్లేయర్ గా కనిపించింది వర్ష. ఇక హీరోయిన్ గా మారిన తర్వాత ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన మిడిల్ క్లాస్ మెలోడిస్ తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ప్రేక్షకులను తన నటనతో ప్రేక్షకుల చూపును తనవైపు తిప్పుకుంది అందాల ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ. పక్కింటి అమ్మాయిలా కనిపించే రూపంతో ఆకట్టుకుంటూ కుర్రకారును ఫిదా చేస్తోందీ బ్యూటీ.. తెలుగులో రీసెంట్ గా ఊరుపేరు భైరవకోన అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ మధ్య గ్లామర్ మీద కూడా ఫోకస్ పెడుతూ అప్పుడప్పుడు ఫొటోస్ తో ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ థన్ ఆ బ్యూటీఫుల్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. గ్లామరస్ ఫొటోలతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ వయ్యారి భామ.

Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056